మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట


# విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలి

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 10 ప్రభాతవార్త :** అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాఇంటర్మీడియట్ విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రభు త్వ సంక్షేమ విద్యాసంస్థల ప్రిన్సిపల్స్‌కు, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపల్స్‌కు సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు అన్ని విద్యా సంస్థల్లో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు అధ్యాపకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. డిప్రెషన్‌కు గురయ్యే విద్యార్థులను గుర్తించేందుకు ప్రత్యేకంగా 3అధ్యాపకులను నియమించాలని చెప్పారు.అనంతరం వారికి సైకాలజిస్టులద్వారా మానసిక ధైర్యం పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా విద్యార్థుల ఆత్మహత్యలను నివారించవచ్చని తెలిపారు. మానసిక ఆరోగ్య సమస్యల కోసం 14416, బాలల సమస్యల గురించి నివేదించడానికి 1098టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నెంబర్లను వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా, అన్నివిద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్‌కమిటీలను ఏర్పాటుచేయాలని సూచించారు. హాస్టల్‌కి స్టాక్ వచ్చినప్పుడు మెస్‌కమిటీ సభ్యులు, విద్యార్థులు ఆధ్వర్యంలోనే దించుకోవాలని, తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి అంజయ్య, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ రంగారావు, అన్ని సంక్షేమ శాఖల అధికారులు, సంక్షేమ శాఖల విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, ప్రైవేటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి వరకు అభ్యంతరాలు సమర్పించాలి

**మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశం**

**రాజకీయ పార్టీలతో కలెక్టర్ సమావేశం**



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో డిసెంబరు 10 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ముసాయిదా పోలింగ్ స్టేషన్‌ల జాబితాపై ఈ నెల 7 నుండి 12 వరకు అభ్యం తరాలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ముసాయిదా పోలింగ్ స్టేషన్ జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 7న గ్రామ పంచాయతీ ముసాయిదా పోలింగ్ స్టేషన్ జాబితాను అన్ని గ్రామ పంచాయతీ లు,మండల పరిషత్ కార్యాలయం లలో ప్రచురించినట్లు తెలిపారు. ఈముసాయిదా పోలింగ్ స్టేషన్‌ల జాబితాపై ఈ నెల7నుండి 12 వరకు అభ్యంతరాలు ఉంటే సమర్పించాలని ఆమె సూచించారు. ఈ నెల 12 న మండల స్థాయిలో ఆయా మండలాల ఎంపిడిఓలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు.ఈ నెల 13న వచ్చిన అభ్యంతరాలు, ఆక్షేపణలు పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 17 న జిల్లా కలెక్టర్ ఆమోదంతో తుది పోలింగ్ స్టేషన్‌ల జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,డి.పి. ఓ పార్థ సారథి, అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ(ఐఎన్‌సి), సురేష్, రాజ్ కుమార్ (సిపిఎం), సాదత్ (ఎంఐఎం), రాజేందర్ రెడ్డి(బిజెపి),బి.ఎం. సామ్యూల్ (వైఎస్ఆర్‌సిపి) తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గం రాజమర్గం

**జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి :ఎస్పీ**



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 10 ప్రభాతవార్త:** రాజీమార్గం రాజమార్గమని, కక్షకారుణ్యాలతో ఏమీ సాధించలేమ ని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని జిల్లా ఎస్పీ డి.జానకి అన్నారు. ఈ మేర కు మంగళవారం పత్రికా ప్రకటనను వి డుదల చేశారు. ఈ నెల 14న జరుగను న్న జాతీయ లోక్ అదాలత్ కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.లోక్ అదాలత్ ద్వారా సత్వరన్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు, పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను లను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# మాదక ద్రవ్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలి :కలెక్టర్





సమావేశంలో పాల్గొన్న జిల్లా అధికారులు

(ఇన్‌సెట్లో) సూచనలు ఇస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి క్రైమ్ డిసెంబరు 10 ప్రభాతవార్త:** మాదకద్రవ్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అందుకు అన్ని విద్యా సంస్థల ప్రిన్సిపల్స్ కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం వనపర్తి సమీకృత కార్యాలయాల సముదాయ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల ప్రిన్సిపల్స్, కోఆర్డినేటర్లతో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి, ఇతర జిల్లా అధికారులతో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటికి పరిష్కారాల గురించి చర్చించి ముఖ్య సూచనలు చేశారు. చైల్డ్ కేర్ టోల్ ఫ్రీ నెంబర్ 1098, టెలి మానస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416 గురించి వివరించారు. మానసిక ఆందోళనలు ఉన్నవారు పై టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి ఉచితంగా పరిష్కారాన్ని తెలుసుకోవచ్చని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ పుష్పలత, జిల్లాలోని అన్ని విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ కోఆర్డినేటర్లు, ఎన్సీడీ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ కొండ, అశోక్ పాల్గొన్నారు.

# ఆహారం నాణ్యతగా ఉండాలి

**హన్వాడ జడ్పీ హైస్కూల్‌ను సందర్శించిన కలెక్టర్ విజయేంద్రబోయి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 10 ప్రభాతవార్త:** విద్యార్థులకు వర్తించే మధ్యాహ్నం భోజనం నాణ్య తగా ఉండాలని, ప్రతిరోజు ఉపాధ్యాయులు పరీక్షించిన తర్వాతే పిల్లలకు అందివ్వాలని కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశించారు. హన్వాడ మండలం వేపూర్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం ఆస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంట గది, స్టోర్ రూం పరిశీలించారు. వంట గదిలో సరకు చూసి వంట గదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పదవతరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. పదవ తరగతిలో పాఠ్యాంశాలు, బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టమైన సబ్జెక్ట్‌లు, సులువైన సబ్జెక్ట్‌ల గురించి అడుగగా గణితం, ఫిజికల్ సైన్స్ సబ్జెక్ట్ లు కష్టమైన సబ్జెక్ట్‌లుగా విద్యార్థులు తెలిపారు. ప్రత్యేక తరగతులు గురించి అడిగారు. ప్రత్యేక తరగతులలో విద్యార్థులకు కష్టమైన సబ్జెక్ట్‌లపై దృష్టి సారించి బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు గౌరీ శంకర్ తదితరులు ఉన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

- **జిల్లా వ్యాప్తంగా రూ.2లక్షల 33వేల 124 దరఖాస్తులు**
- **నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 10 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరములో జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై వివరించారు. మొబైల్ యాప్ ను వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన తీరును ఒక్కో అంశం వారీగా కలెక్టర్ అధికారులకు అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఏయే అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్ లో వివరాలను ఏవిధంగా పొందుపర్చాలి అనే అంశాలను వివరించారు. ఈ దరఖాస్తులన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల ఇన్స్పెక్షన్ మొబైల్ యాప్ ద్వారా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శిలు, మున్సిపాలిటీలలో వార్డు అధికారులు పరిశీలించాలని చెప్పారు. సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. దరఖాస్తుదారులు బిపిఎల్ వర్గం,ప్రస్తుత నివాస గృహానికి సంబంధించిన పూర్తి వివరాలు, కులం,చిరునామా, అన్ని వివరాలతో పాటు, ప్రస్తుతం ఉన్న ఇంటి దగ్గర తీసుకున్న ఫోటో, ఇంటి పరిస్థితిపై లోపల,బయట ఫోటోలు,అలాగే కొత్తగా నిర్మించ తలపెట్టిన స్థలం, దానికి సంబంధించిన పూర్తి వివరాలను మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయాలని చెప్పారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలని అన్నారు. ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించిన కలెక్టర్, ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువు లోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు, జడ్పీ డిప్యూటీ సీఈవో గోపాల్, డిపిఓ రామ్మోహన్ రావు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ పాఠశాల దేవరకద్రలో ఏర్పాటు చేయాలి

**పాఠశాల మంజూరు వెనక మా కృషి ఉంది**

**ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి విజ్ఞప్తి**

**విలేకరుల సమావేశంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల**



కొత్తకోటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల

**కొత్తకోట డిసెంబరు 10 ప్రభాతవార్త :** ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్టానికి 7 నవోదయ పాఠశాలలను మంజూరు చేసిందని అందుకు స్వాగతిస్తూ మహబూబ్‌నగర్‌కు మంజూరైనా నవోదయ పాఠశాలను దేవరకద్ర నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలనీ పాలమూరు ఎంపీ డీకే అరుణ, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుకెసిని విశ్వేశ్వర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి నవోదయ పాఠశాల రావడం పట్ల మా కృషి చాలా ఉందని అన్నారు. 2019 మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, నేను కేంద్ర మంత్రిని కలిసి దేవరకద్ర నియోజకవర్గంలో నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలనీ లెటర్లు ఇచ్చామని గుర్తు చేశారు. ఆ తర్వాత దానిని మంత్రికి గుర్తు చేస్తూ వచ్చామని చెప్పారు. మా ప్రయత్నం, మా కృషి వల్లే ఈ రోజు నవోదయ పాఠశాల మంజూరైందని గుర్తు చేశారు. అందుకే ఎంపీ డీకే అరుణ, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మా ప్రయాసాన్ని గుర్తించి దేవరకద్ర నియోజకవర్గంలో నవోదయ పాఠశాల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దేవరకద్ర నియోజకవర్గంలో నవోదయ పాఠశాల ఏర్పాటు కొరకు కావాల్సినంత స్థలం కూడా సిద్దంగా ఉందని చెప్పారు. మన ఉమ్మడి జిల్లాలో ఒక్కటే నవోదయ ఉందని మరొకటి వస్తే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించిన వారం అవుతామని భావించి అప్పటి నుండి ప్రయత్నించమని మా ప్రయత్నమే ఈ రోజు పాఠశాల వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు వామన్ గౌడ్, విశ్వేశ్వర్, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ వైస్ చైర్మన్ జయమ్మ, మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, కౌన్సిలర్లు ఖాజామైనొద్దీన్, సంధ్య రవీందర్ రెడ్డి, పద్మ అయ్యన్న, పండ్ల రాములు, నాగన్న, కో ఆప్షన్ సభ్యులు సుజాత, వసీం, వహీద్, నాయకులు గాడిల ప్రశాంత్, బాబు రెడ్డి, కొండారెడ్డి, ఆకుల శ్రీను, గులాబీ గోవింద్, నెహ్రు, శ్రీనుజీ, నాగవర్ధన్ రెడ్డి, నరోత్తమ్ రెడ్డి, వడ్డే శ్రీను, కిరణ్, మహేష్, వికాస్, నాగేష్, షకీల్, పరశురాం, లక్ష్మణ్ నాయక్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఫ్లెక్సీ చించివేతపై స్వాముల ధర్నా .!

**అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో.. నిందితుడిని కఠినంగా శిక్షించాలని నిరస..**



బిజినేపల్లిలో నిరసన తెలుపుతున్న స్వాములు

**బిజినేపల్లి,డిసెంబరు10 ప్రభాతవార్త:** ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ఏకశిలా పదునెట్టంబడి 11వ వార్షికోత్సవ అభిషేక పూజ మహోత్సవం ఫ్లెక్సీ చించివేతపై మంగళవారం ఉదయం స్వాములు, హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. అంబేద్కర్ చౌరస్తాలో అయ్యప్ప ఆంజనేయ స్వాములు హిందూ సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో అభిషేక మహోత్సవ పూజ ఫ్లెక్సీ చించివేతపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బైఠాయించారు. హిందూ దేవి దేవతలను అవమానపరిచేలా ఓవర్గానికి చెందిన యువకుడు ఫ్లెక్సీని చించడమే కాక , హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్తించాడని ఆందోళనకు దిగారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని, గతంలో సైతం ఆలయాల్లో దేవి దేవతలకు అవమానం జరిగేలా జరిగిన సంఘటనలపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఆంజనేయ అయ్యప్ప స్వాములు చౌరస్తాలో బయటయించి దాదాపు రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించి భజనలు చేస్తూ నిరసన తెలిపారు. సంఘటనకు కారకుడైన యువకుడ్ని గ్రామం నుంచి బహిష్కరించాలంటూ డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యక్తులే అతివాద జిహాదీ శక్తులుగా మారి హిందూ సమాజంపై విరుచుకుప డుతున్నారని ఆరోపించారు. ఈ సంఘటనతో సీఐ కనకయ్య గౌడ్, ఎస్సై శ్రీనివాస్, ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రక్షణ చర్యలు చేపట్టారు. నిందితున్ని అదుపులోకి తీసుకొని కఠినంగా శిక్షిస్తామని సీఐ అయ్యప్ప స్వాములకు హిందూ సంఘాల ఐక్యవేదిక సభ్యుల కు నచ్చజెప్పడంతో నిరసన విరమించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో జరిగిన సంఘటనపై అయ్యప్ప సేవా సమితి సభ్యులు ఫిర్యా దుచేశారు. ఈ సంఘటనతో మండల కేంద్రంలోని వ్యాపార సంస్థలు హోటల్లు దుకాణా దారులు స్వచ్ఛందంగా బందుకు పిలుపునిచ్చారు.



అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకోలో పాల్గొన్న హిందూ సంఘాల ఐక్యవేదిక సభ్యులు

## ముసాయిదా జాబితాపై
# అభ్యంతరాలు తెలియజేయాలి

- **రాజకీయ పార్టీలను కోరిన కలెక్టర్,**
- **నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 10 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12వ తేదీ లోపు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రాజకీయ పార్టీలను కోరారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరములో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టర్ పర్యవేక్షణలో ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ నెల 7వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో ముసాయిదా జాబితాను ప్రకటించామని గుర్తు చేశారు. జిల్లాలో మొత్తం 464, గ్రామ పంచాయతీలు, 4140, వార్డులు ఉండగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ 4140, పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు. ఈ పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 12 వ తేదీలోపు తెలుపవచ్చని, 12న అన్ని మండలాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓలు నిర్వహించే సమావేశంలోనూ అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13వ తేదీన పరిష్కరించడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ ఆమోదం అనంతరం ఈ నెల 17న అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటించబడుతుందని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ రావు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గోనుపాడులో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను
# పరిశీలన చేసిన అదనపు కలెక్టర్



ఇండ్ల సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

**గద్వాల, డిసెంబరు 10 ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు ,జిల్లా పంచాయతీ అధికారి శ్యామ్ సుందర్ లు మంగళవారం గద్వాల మండలంలోని గోనపాడు గ్రామపంచాయతీని సందర్శించడం జరిగినది.ఈ విషయంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి సర్వే చేయుచున్న యాప్ ను పరిశీలించారు.ప్రతి ఒక్కరి డాక్యుమెంట్ వివరాలు సరిగా పరిశీలించి నమోదు చేయవలసినదిగా పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఎంపీడీవో పి చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి సలేహా గ్రామస్తులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా గ్రూప్ 2 పరీక్షలు

**గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**



జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల డిసెంబరు 10 ప్రభాతవార్త :** టీజీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షలు నెల 15,16 తేదీలలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ 2 పరీక్షలను రెండు రోజుల పాటు నాలుగు దఫాలుగా నిర్వహించడం జరుగుతుందని ఉదయం 10:00 గంటల నుండి 12.30 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30గంటల వరకు రెండు సెషన్‌లలో రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందు( ఉ. 08:30 నుండి 9.30 గంటలకు) (మధ్యాహ్నం 2:00 నుండి 2.30 గంటలకు) చేరుకోవాలని అనంతరం గేట్లను మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 15న ఉదయం 10:00 నుంచి 12:30 గంటల వరకు పేపర్1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్, మధ్యాహ్నం 3:00 నుంచి 5:30 గంటల వరకు పేపర్2 హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ, డిసెంబర్ 16న ఉదయం 10:00 నుంచి 12:30 గంటల వరకు పేపర్3 ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్, మధ్యాహ్నం 3:00 నుంచి 5:30 గంటల వరకు పేపర్4 తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్ పరీక్షలు నిర్వహించనున్నట్టు వివరించారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలని తెలిపారు. ఆలస్యం అయిన వారికి ఎట్టి పరిస్థితులలో పరీక్ష హాల్లో అనుమతించబడదని తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లాలో 28 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని 9,610 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ నుండి -మిగతా4లో..

## జిల్లాలో 2,366 పోలింగ్ కేంద్రాలు

**అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు**



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు10 ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ ఎన్నికల కోసం జిల్లాలో 2, 366 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల అంశంపై మంగళవారం జిల్లా స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 260 గ్రామ పంచాయతీలలోని 2,366 వార్డులకు గాను, పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొత్తం 2,366 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. వీటిలో 200 లోపల ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 1,700 ఉన్నాయని, 201-400 మధ్య ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 652 ఉన్నాయని, 401 పైన ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 14 ఉన్నాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాల విషయంలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలుపమని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. తదుపరి డిసెంబర్ 12వ తేదీన మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. సమావేశంలో జడ్పీ సీఈఓ యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి సురేష్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు, ఎల్లుండి జిల్లా స్థాయి విజ్ఞాన ప్రదర్శనలు

**విద్యార్థులను సంసిద్ధులను చేయండి: జిల్లా విద్యాశాఖాధికారి ప్రవీణ్ కుమార్**

**మహబూబ్‌నగర్ బ్యూరో డిసెంబరు 10 ప్రభాతవార్త:** రేపటి నుంచి నిర్వహించే జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలను విజయవంతం చేయాలని మహబూబ్నగర్ డిఈఓ ఏ ప్రవీణ్ కుమార్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ అన్ని మేనేజ్‌మెంట్ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్పెషల్ ఆఫీసర్లకు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు జిల్లా స్థాయి రాజ్యస్థరియా బాల్ వైజ్ఞానిక ప్రదర్శని (ఆర్ఎస్‌బివిపి) 202425 మరియు ఇన్స్పైర్ (202324 సంవత్సరానికి మంజూరైన ఇన్స్పైర్ అవార్డులు) జిల్లా స్థాయి ఎగ్జిబిషన్ మరియు ప్రాజెక్ట్ కాంపిటీషన్ (డిఎల్ఇపిసి) 202324 ఈ రెండు విజ్ఞాన ప్రదర్శనలకు సంసిద్ధులుగా ఉండాలని సూచించారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ పల్లి వద్ద ఫాతిమా విద్యాలయంలో ఈనెల 12, 13 తేదీల్లో ఫాతిమా విద్యాలయంలో నిర్వహించనున్నామని డీఈవో తెలియజేశారు. పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారి బి.శ్రీనివాసులు 8897155001 సంప్రదించాలని తెలిపారు.

## క్రీడలు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసులు

**అమరచింత డిసెంబరు 10 ప్రభాతవార్త :** క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని క్రీడలు ఆనందస్వాల మధ్య క్రీడాకారులు జరుపుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను ఆయన ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను అధికారులు పరిచయం చేసుకున్నారు. ప్రతి పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తుందని ప్రతి క్రీడాకారుడు క్రీడల్లో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, సురేష్ ఎంపీ ఓ నరసింహులు ఎంఈఓ భాస్కర్ సింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ అవినీతి దినోత్సవం



మాట్లాడుతున్న జి. నారాయణ

**మక్తల్‌టౌన్, డిసెంబరు10 ప్రభాతవార్త:** అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం మరియు డిసెంబర్ 10న మానవహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణం లోని శాఖ గ్రంథాలయంలో జి.నారాయణ (ఆర్‌టి) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అద్యక్షతన కార్య క్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజమ్మ పాల్గొన్నారు. రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా పాల్గొని స్వరాజ్యంలో ప్రజల పన్నుతో నడుస్తున్న ప్రభుత్వపాలనలో హక్కుగా రావాల్సి న సేవలను కొందరు మధ్య వర్తుల ప్రమేయంతో లంచాల రూపంలో అవినీతికి పాల్పడుతూ ప్రజలకు దక్కావాల్సి న సేవలను దక్కకుండా చేస్తున్నారనీ అన్నారు .దీనితో రాష్ట్రము, దేశము అభివృద్ధిలో వెనుకకు పడి పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు దక్కాల్సి న హక్కును ప్రజలకు నిస్పక్ష పాతంగా అందేలాచేస్తామని, ఓటు ద్వారా ఎన్నికైన నేతలు అవినీతి పరులకు కొమ్మఖాస్తూ ప్రజలకు మోసంచేస్తున్నారన్నారు. వారి అండతో ఉద్యోగస్తులు కూడా అదే దారిలో వెళుతున్నారని ,అందుకే సమాచారహక్కు చట్టం 2005లో వచ్చిపౌర సేవ పత్రం తీసుకోచ్చిందన్నారు. దీని ఉద్దేశం ప్రజలు అడిగినా అడగకున్నా ,ప్రతి కార్యాలయం వారి, వారి విధులను కార్యానికి పట్టు సమయాన్ని విధిగా బోర్డుపై ప్రకటించాలని తెలిపారు. ప్రజలు సమాచారం కోరితే 30 రోజులలో ఇవ్వాలి ఈ విధంగా ప్రతి ఒక్కరూ జవాబుదారితనం వహించాలని మానవ హక్కులకు భంగం కలుగకుండా అందరిని సమానంగా గౌరవించాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. బాలరాజు, ఎమ్ .బసన్న, నర్సిములు, నీలమ్మ జి. సిరాజ్ తదితరులు పాల్గొనారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా నిరంజన్ రెడ్డి

**బి.ఆర్.ఎస్ పార్టీ జీవిత భీమా చెక్కుల పంపిణీ**



బాధితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న నిరంజన్ రెడ్డి

**పెబ్బేరు డిసెంబరు 10 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామములో వివిధ కారణాలతో మరణించిన కార్యకర్తల కుటుంబాలకు బి.ఆర్.ఎస్ పార్టీ జీవిత భీమా చెక్కులు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి వారి వారసులకు అందించారు. బూరమోని శేఖర్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన భార్య జ్యోతికి 2లక్షలు కేశపాగ బొజ్జన్న రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన భార్యగోపాలమ్మకి 2లక్షలు అదే విధంగా, బూడిదపాడుకు గూడెం రాముడు విద్యుత్తుషాక్ వల్ల మరణించారు. ఆయన తండ్రి గోకారికి 2లక్షల రూపాయల భీమా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె.సి.ఆర్ కార్యకర్తల సంక్షేమం కోసం ముందుచూపుతో రైతులు భీమా, కార్యకర్తలకు జీవిత భీమా ఏర్పాటు చేశారని కుటుంబ పెద్దను కోల్పోయి దుఃఖంలో ఉన్న వారికి పెద్దకొడుకువల్లె అండగా నిలిచారని అన్నారు. బూడిదపాడు లో న్యాయవాది కిషోర్ కుమార్ రెడ్డి, నరసింహ రెడ్డి తదితరులు నిరంజన్ రెడ్డినీ సన్మానించారు. కొత్త సూగుర్ గ్రామములో బి.ఆర్.ఎస్ సీనియర్ కార్యకర్త జూదం.రాజు మరణించారు. వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తాను అండగా ఉంటానని పిల్లలను చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మండల అధ్యక్షులు వనం రాములు అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, కురుమూర్తి యాదవ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్, మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ సాయినాథ్ ,మున్సిపల్ వైస్ చైర్మెన్ కర్రెస్వామి ,మాజీ జడ్పిటిసి పద్మ వెంకటేష్, కృష్ణారెడ్డి, వేణురెడ్డి, ఎల్లారెడ్డి ,గోపిబాబు ,పాతపల్లి గోవిందు, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్, మధు, యాదగిరి, జూదం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

**పెబ్బేరు ఎస్ ఐ హరిప్రసాద్ రెడ్డి**



డంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ఎస్సై హరిప్రసాద్ రెడ్డి

**పెబ్బేరు డిసెంబరు 10 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణ పరిధిలో బస్టాండ్ ప్రాంగణం ఎదురుగా ఆటో డ్రైవర్లు, వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి మీ గమ్యాన్ని సురక్షితంగా చేరుకోవాలి డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆటోలను ఎక్కడబడితే అక్కడ నిలబెట్టరాదన్నారు. ఆటోలకు అన్ని అర్హత పత్రాలు తప్పనిసరిగా ఉండాలని పట్టణంలోని ముఖ్య కుడలిలో ఆటోలను క్రమ పద్ధతిలో నిలపాలని సూచించారు. ఆర్‌టిసి బస్టాండు, సుభాష్ చౌరస్తా, కొల్లాపూర్ చౌరస్తా దగ్గర ఆటోలను అస్తవ్యస్తంగా నిలపడం వల్ల ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను అనుమతించవద్దని డ్రైవర్ సీట్ లో ప్రయాణికులను కూర్చోబెట్టరాదని ఆటోలో ప్రయాణించే మహిళల పట్ల కొంతమంది ఆటో డ్రైవర్లు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చిందన్నారు ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఆటోడ్రైవర్లు స్వస్తి పలకాలి అన్నారు. లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లకు ఏమైనా సమస్యలుంటే పోలీసులను సంప్రదించాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు, కానిస్టేబుల్‌లో రవికుమార్, కృష్ణ ,వాహన డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నరాజమూర్ దేవస్థానం వద్ద 7 వసతిగృహాల ఏర్పాటు

**- వాస్తుపూజ చేసి ప్రారంభం**

**- ఆంజనేయస్వామి దేవస్థానానికి దాతల సహకారం**

**- నిర్మాణ దాతలను అభినందించిన భక్తులు**



దేవస్థానం వద్ద జ్ఞాపికలతో దాతలు,పురోహితులు

**దేవరకద్ర,డిసెంబరు 10 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద భక్తులకోసం 7వసతిగృహాలను దాతలు ఏర్పాటుచేశారు. వాటిని మంగళవారం ప్రత్యేక వాస్తుపూజలు చేసి ప్రారంభించారు. చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద భక్తుల సౌకర్యార్థం వసతిగృహాలను ఏర్పాటుచేయాలని దాతలు నిర్ణయించారు. అందులో భాగంగానే రాంపూర్‌కు చెందిన జిన్నవరం సుగుణాదేవి-భీంరెడ్డిల జ్ఞాపకార్థం ఈ వసతిగృహాలను నిర్మించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని నిర్మించిన వసతిగృహాలను సుమూహూర్తంలో ప్రారంభించారు. రాంపూర్‌కు చెందిన జిన్నవరంశారద-రాజేందర్‌రెడ్డి, జిన్నవరం విజయలక్ష్మీ-సత్యశీలారెడ్డి, జిన్నవరం వేదవతి-రవీందర్‌రెడ్డి, జిన్నవరం లక్ష్మీ-విజయేందర్‌రెడ్డి, జిన్నవరం మంజుల-జితేందర్‌రెడ్డి, జిన్నవరం సునంద-కీర్తిశేషులు ప్రతాప్‌రెడ్డి, జిన్నవరం ఉమా-ప్రభాకర్‌రెడ్డి, జిన్నవరం లావణ్య-కీర్తి శేషులు చంద్రశేఖర్‌రెడ్డి, జిన్నవరం అర్చన-రాజశేఖర్‌రెడ్డి, సత్వార్‌కు చెందిన గాయత్రి-సంగారెడ్డి, పారుపల్లికి చెందిన కిష్ఠంపల్లి ప్రణిత-రాజేశ్వర్‌రెడ్డి, మహబూబ్‌నగర్‌కు చెందిన గురుకుంట సింధూజ-రాఘవేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులు తమ సొంత నిధులతో ఈ వసతిగృహాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ దైవమార్గంలో ఈ పవిత్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఆ దేవుడి ఆశిస్సులతోనే ఈ పని చేశామన్నారు. ఓ దేవస్థానం వద్ద ఈ పని చేసినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. వసతిగృహాలను నిర్మించిన దాతలను భక్తులు అభినందిస్తున్నారు.

**జ్ఞాపికలతో దాతలకు సత్కారం..**

చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద భక్తులకోసం వసతిగృహాలను ఏర్పాటు చేసిన కుటుంబాలను మంగళవారం దేవస్థానం తరపున దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. స్వామి వారి జ్ఞాపికలను వారికి అందజేసి సత్కరించారు. వారిపై అక్షింతలు చల్లి పురోహితులు ఆశీర్వచనం పలికారు. అనంతరం దాతలు దేవస్థానం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్, వ్యవస్థాపక వంశీయులు రాఘవేంద్రచారి, పురోహితులు, మేనేజర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణే అత్యంత కీలకం

**ఎన్నికలపై విద్యార్థి దశ నుండే విద్యార్థులకు అవగాహన అవసరం డీఈఓ రమేష్‌కుమార్**



ఓటు విధానంపై అవగాహన కల్పిస్తూ ఓటు వేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 10 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రాముఖ్యత ఎన్నికల విధానం ప్రజాస్వామ్యానికి ఎంత ముఖ్యమో, కీలకమో తెలియజేసే భారత ఎన్నికల ప్రక్రియ గొప్పత నాన్ని పాఠశాల దశ నుండే విద్యార్థులకు అవగాహన కల్పించడం ఎంతో ఆవశ్యకత అని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని విద్యా ర్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిర్వహించే భారత ఎన్నికల నిర్వహణ పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ఉద్దేశంతో మంగళవారం నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని గగ్గలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సహజ ఎన్నికలకు తీసిపోని విధంగా 2024 మాదిరి ఎన్నికలు నిర్వహించి విద్యార్థులకు భారత ఎన్నికల నిర్వహణపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్‌కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ హాజరై తను మొదటి ఓటరుగా ఓటు వేసి విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రజాస్వా మ్యంలో ఎన్నికల ప్రక్రియ రహస్య బ్యాలెట్ పద్ధతిని అనుసరిస్తుం దని, పోటీని సజావుగా నిర్వహించడానికి భారత ఎన్నికల ప్రక్రియ చాలా ఉపయోగకరంగా ఉంటుందని డీఈఓ తెలిపారు. అంతేకా కుండా వారు తమ ఓటుకు సంబంధించి ఎవరికీ సమాధానం చెప్పాల్సిన బాధ్యత లేనందున వారు ఓటరు గోప్యత మరియు భద్రతను కూడా కాపాడుతుందన్నారు. ఎన్నికలలో ఎవరు గెలుస్తారో నిర్ణయించడానికి ఇది న్యాయమైన మార్గమని, ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రాముఖ్యత ఎన్నికల విధానం ప్రజాస్వామ్యానికి ఎంత ముఖ్యమో, కీలకమో తెలియజేస్తుందని తెలిపారు. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది అని, ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రాజ్యాంగం కల్పించిన గొప్ప అవకాశం అన్నారు. దేశం కోసం పని చేయడానికి మరియు ఉజ్వల భవిష్యత్తును చేయడానికి సరసమైన అవకాశాన్ని పొందేందు, ఏ వ్యక్తి అయినా కులం , మతం, లింగం, మతం లేదా అంతకంటే ఎక్కువ వివక్ష లేకుండా ప్రభుత్వంలో భాగం అయ్యేలా కూడా ఓటు హక్కు నిర్ధారిస్తుందని తెలిపారు. ఒక వ్యక్తి ఓటు హక్కును సంపాదించినప్పుడు, వారు తమ చేతుల్లో ఉన్న శక్తిని గ్రహించి బాధ్యతాయుతంగా తమ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో కీలకమోతుందన్నారు. ప్రతి విద్యార్థి భారత ఎన్నికల విధి విధానాలను విద్యార్థి దశ నుండే పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఎన్నికల విధానాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించిన వారమవుతామని, మాదిరి ఎన్నికల నిర్వహించిన ఉపాధ్యాయులు, సోషల్ ఉపాధ్యాయులను డిఇఓ సందర్భంగా అభినందించారు. ఈ ఎన్నికల అధికారులుగా పాఠశాల విద్యార్థులు ఎన్నికల సిబ్బంది గా శ్రావ్యశ్రీ, ఇందు,.శ్రీలత, భాను ప్రసాద్ లు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శి.రాజశేఖర్ రావు, ఉపాధ్యాయులు నాగరాజు, రవికుమార్, స్వరూపారాణి, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, జి దేవరాజు, ఎం.శేఖర్, విజయలక్ష్మి, సంధ్యారాణి, దేవేందర్, రాజ్‌లు తెర వెనక నుండి విద్యార్థులను ప్రోత్సహించారు.

## భూత్పూర్‌లో తెలంగాణ తల్లికి బీఆర్ఎస్ నాయకుల క్షీరాభిషేకం

**- కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు - నల్లబాడ్జిలతో కళ్లకు గంతలు కట్టుకుని నిరసనలు**



భూత్పూర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఇతర బీఆర్ఎస్ నాయకులు

**భూత్పూర్,డిసెంబరు 10,ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతమున్న తెలంగాణ విగ్రహం రూపురేఖలు మార్చి ఈనెల 9నఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని సెక్రటేరియట్ ఎదుటు నూతనంగా రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర అధిష్టానం పిలుపుమేరకు మంగళవారం భూత్పూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తెలం గాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్ మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో రూపొందించిన అసలైన తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చి కాంగ్రె స్ పార్టీ తమకనుకూలమైన తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం ముందు ఆవిష్కరించడం కాంగ్రెస్ స్వార్థచింతనను గుర్తు చేస్తున్నదని విమర్శించారు. రాష్ట్ర చిహ్నాలను మార్చడం సీఎం రేవంత్‌రెడ్డి మూర్ఖత్వానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డితో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, మనెమోని సత్యనారాయణ, టి.మురళిధర్‌గౌడ్, సత్తూర్ చంద్రశేఖర్ గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, మొహ్మద్ సాధిక్, మేకల సత్యనారాయణ, సత్తూర్ అశోక్‌గౌడ్, సత్తూర్ సురేష్ గౌడ్, గడ్డం ప్రేమ్ కుమార్, మొహ్మద్ ఆహ్మద్, మొహ్మద్ షేక్ యాసిన్, గొడుగు వెంకటరాజు, గడ్డం రాములు, గడ్డం యాదయ్య, వడ్ల బ్రహ్మయ్య, గడ్డం డీలర్ నర్సింహులు, బోల వెంకట్రాములు, మాల విఠల్‌దాస్ వెంకటేష్, మండి ఆటో వెంకటయ్య, యాదయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సంవత్సరాల కాలంలో మీరు చేసింది సున్నా

**మేము పూర్తి చేసిన పనులకు మీరు ప్రారంభిస్తున్నారు**

**కెసిఆర్ మీద తిట్లు, దేవుని మీద ఓట్లు, చేసేదానికి తూట్లు**

**రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకోసం పని చేయండి**

**ఇంటిగ్రెటెడ్ స్కూల్ ను వేరేచోటుకు తరలించండి**

**దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**



కొత్తకోటలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం ర్యాలీగా వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే

**కొత్తకోట డిసెంబరు 10 ప్రభాతవార్త :** సంవత్సరాల కాలంలో మీరు చేసిన అభివృద్ధి ఏదుంది చూపిస్తారా అందుకు చర్చకు సిద్ధమా మీరు చేసింది పెద్ద సున్నా తప్ప మరేం లేదని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం కొత్తకోటలో మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ తల్లి ముద్దు కాంగ్రెస్ తెలంగాణ తల్లి వద్దు అనే నినాదంతో కొత్తకోట చౌరస్తా నుండి మాజీ ఎమ్మెల్యే ఆలతో బిఆర్ఎస్ నాయకులు కలిసి ర్యాలీగా వెళ్లి తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మేము అధికారం లో ఉన్నప్పుడు కోట్లలో నిధులు తెచ్చి అభివృద్ధి పనులు పూర్తి చేస్తే ఆ పనులకు మీరు రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొద్దున లేస్తే కెసిఆర్ మీద తిట్లు, దేవుని మీద ఓట్లు, చేసేదానికి తూట్లు అనే విధంగా వ్యవరిస్తున్నారని రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకోసం పని చేయలే కానీ కెసిఆర్ తిట్టనిక్కే ప్రజలు నీకు అవకాశం ఇవ్వలేదని అన్నారు. దేవరకద్ర నియోజవర్గానికి ఇంటిగ్రెటెడ్ స్కూల్ తీసుకురావడం సంతోషమే కానీ 2500 మంది ఉండే ఇంటిగ్రెటెడ్ స్కూల్ మారుమూల గ్రామంలో ఉండకుండా జాతీయ రహదారి సమీపంలో, లేకపోతే కొత్తకోట, దేవరకద్ర మండలలలో ఏర్పాటుచేస్తే రవాణా సౌకర్యం, సదుపాయాలు ఉంటాయని ఆ విదంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ గ్రామానికి సమీపంలో ఇతనల్ ఫ్యాక్టరీ ఉందని పక్కన ఉన్న రెండు గ్రామాల ప్రజలు సాయంత్రం అయిందంటే విశవాయువు వల్ల ఇబ్బందులు పడుతున్నారని ఇప్పుడు అక్కడ ఈ పాఠశాల కడితే విద్యార్థుల ప్రాణాలకే ప్రమాదం అవుతుందని అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఎందుకు మోనంగా ఉన్నారో అర్థం కావడం లేదని ఎమ్మెల్యే అయన గ్రామానికే ఎమ్మెల్యే కాదు నియోజకవర్గానికి ఎమ్మెల్యే అని అన్నారు. మీరు విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో చెప్పాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయింది ఇంత వరకు ఒక్క అభివృద్ధి పనికైనా నిధులు తెచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరి అధికారం ఇస్తే తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం, టిఎస్ తీసి టిజీ గా మార్చడం, సచివాలయం ముందు గెట్ తీసేయ్యడం ఇవి కావు మార్పు అంటే అని అన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ పూర్తి కాలేదు, రైతు భరోసా ఇవ్వలేదు, కళ్యాణ లక్ష్మికి నిధులు ఇవ్వాలె, ఆడబిడ్డలకు 25 వందలు ఎక్కడ, అవ్వతాతలకు 4 వేలు ఇవ్వాలె, నిరుద్యోగులకు 5లక్షలు ఏమయ్యాయి, విద్యార్థులకు స్కూటీలు ఏమైనవి అని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీసం 25 కూడా పూర్తి చేయకుండా తేమ లేదనే సాకుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. పండించిన పంట దాన్యాన్ని దళారులకు అమ్మే విదంగా కాంగ్రెస్ నాయకులే ప్రేరేపిస్తున్నారని చెప్పారు. మేము చేసిన అభివృద్ధి ఏ ఊరికి పోయిన కనిపిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లు వామన్ గౌడ్, విశ్వేశ్వర్, మాజీ ఎంపీపీ గుంత మోనిక, మున్సిపల్ వైస్ చైర్మన్ జయమ్మ, మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, కౌన్సిలర్లు ఖాజామైనొద్దీన్, సంధ్య రవీందర్ రెడ్డి, పద్మ అయ్యన్న, పండ్ల రాములు, నాగన్న, కో ఆప్షన్ సభ్యులు సుజాత, వసీం, వహీద్, నాయకులు గాడిల ప్రశాంత్, బాబు రెడ్డి, కొండారెడ్డి, ఆకుల శ్రీను, గులాబీ గోవింద్, నెహ్రు, శ్రీనుజీ, నాగవర్ధన్ రెడ్డి, నరోత్తమ్ రెడ్డి, వడ్డే శ్రీను, కిరణ్, మహేష్, వికాస్, నాగేష్, షకీల్, పరశురాం, లక్ష్మణ్ నాయక్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




క్షీరాభిషేకం చేస్తున్న మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే

## పండుగ సాయన్న ఆశయాలు కొనసాగిస్తాం



ఆత్మకూరులో పండుగ సాయన్న చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

**ఆత్మకూరు డిసెంబరు10 ప్రభాతవార్త:** ముదిరాజుల ఆత్మగౌరవం కోసం పోరాడి అసువులు బాసిన పండుగ సాయన్న ఆశయాలు కొనసాగించేందుకు ప్రతి ఒక్క ముదిరాజ్ బిడ్డ కంకణం కట్టుకోవాలని ఆత్మకూరు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌరస్తాలో పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు పండుగ సాయన్న ఆశయాలు కొనసాగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి ముదిరాజుల సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు వాకిటి రాజు ,వాకిటి పరశురాం, పండ్ల నాగేష్ తదితరులతో పాటుగా పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీలు

**ఇటిక్యాల డిసెంబరు 10 ప్రభాతవార్త :** ఈనెల 11 బుధవారం 12 గురువారం నాడు మండల స్థాయిలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మహమ్మద్ అజార్ మోహియుద్దిన్ తెలిపారు. ఉమ్మడి మండలంలోని విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలను బుధవారం ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నట్లు క్రీడల్లో పాల్గొనేందుకు యువకులు, ఉత్సాహవంతులు పాల్గొనాలని ఎంపీడీవో కోరారు.

## మధ్యాహ్న భోజనాన్ని వడ్డించిన ఎంపీడీఓ



విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వడ్డీస్తున్న ఎంపీడీఓ

**కొత్తకోట డిసెంబరు 10 ప్రభాతవార్త :** కొత్తకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్నా సీఎం కప్ క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు అలాగే పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీఓ చెన్నమ్మ పరిశీలించి విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. ఎంపీడీఓ తోపాటు మండల విద్యాధికారి కృష్ణయ్య కూడా పాల్గొని విద్యార్థులకు వడ్డించారు. తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్య వంతంగా ఉండాలని ఆదేశాలతో తనిఖీలుచేసి మంచి భోజనాన్ని వడ్డీస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు భోజన సదుపాయాలు సరిగ్గా ఉన్నప్పుడే మంచి చదువులు చదువుకుంటారని అన్నారు.

## రేపటి నుంచి సిఎం కప్ పోటీలు

**ఉప్పునుంతల, డిసెంబరు 10 ప్రభాతవార్త:** రేపు గురువారం మండల స్థాయిలో సీఎం కప్ పోటీలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ మోహన్‌లాల్ తెలిపారు. మండల పరిధిలోని అన్ని పాఠశాలకు చెందిన విద్యార్థులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎం.పి.డి.ఓ మోహన్ లాల్ కోరారు. ఈకార్యక్రమంపై పూర్తి వివరాల కోసం స్థానిక పిడి లక్ష్మణరావు ను సంప్రదించాలని కోరారు.

## ఎన్ని శక్తులు అడ్డు తగిలిన వర్గీకరణ ఆగదు

**వెల్దండ, డిసెంబరు 10 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ అంతిమ దశకు చేరుకుందని, ఎన్ని శక్తులు అడ్డు తగిలిన వర్గీకరణ ఆగదని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భీముని వీరస్వామి మాదిగ పేర్కొన్నారు. మంగళవారం వెల్దండ మండల కేంద్రంలో దుబ్బ నాగేష్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భీమని వీరస్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. 30 ఏళ్లుగా మందకృష్ణ మాదిగ నల్ల కండువానే ధరించి ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి ఏబిసిడి వర్గీకరణ సాధించారని సందర్భంగా గుర్తు చేశారు. ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ చట్టబద్ధ సాధన కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాలుగా ప్రభుత్వాలపై ఉద్యమాలు పోరాటాలు చేయడం జరుగుతుంది కానీ సుప్రీంకోర్టు ఆగస్టు ఒకటో తారీకు నాడు ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చని హామీ ఇవ్వడం జరిగిందనీ అన్నారు దుబ్బా నగేష్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంఎస్సీ లో ఉన్న 59 కులాలకు ఏబిసిడి వర్గీకరణ చేస్తాం, కొత్త పాత ఉద్యోగ నోటిఫికేషన్లలో రిజర్వేషన్లు కల్పిస్తాం. ప్రత్యేక ఆర్డినెన్స్ తెచ్చి విద్య ఉద్యోగ సాంఘిక సంక్షేమ రంగాలలోమాదిగ మాది ఉపకులాల విద్యార్థులకు న్యాయం చేస్తామనిహామీ ఇవ్వడం జరిగింది. దాదాపు నాలుగు నెలలు గడుస్తున్నాఎస్సీ వర్గీకరణ అంశం గురించి ముఖ్య మంత్రి రేవంత రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విషయంలో జాప్యం చేయడం సిగ్గుచేటుగా భావిస్తున్నాం. మాదిగల పైన ప్రేమ ఉంటే చిత్తశుద్ధితోటి ఎస్సీ వర్గీకరణ చేసి ఎస్సీ లో ఉన్న 59 కులాలకు రిజర్వేషన్లు ఏబిసిడి వర్గీకరణ చేసి అన్నిరంగాలలో కూడా జనాభా దామామా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కటిక రామస్వామి, తుడుం కిరణ్, అంజన్న, మండల మాదిగ ఐక్యవేదిక అధ్యక్షులు పోలే రాజు, పుల్లయ్య, అంజయ్య, శ్రీను, జంగయ్య, భరత్, క్రిస్టల్, పెద్దయ్య మాదిగ, పోలే అశోక్, నారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శుభ్రతలో ఉత్తమ గ్రామ పంచాయతీగా గుండాల

**వెల్దండ, డిసెంబరు 10 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించినట్లయితే అంటు రోగాలు దరిచేరవని అడిషనల్ కలెక్టర్ దేవ సహాయం, డిఆర్‌డిఓ చిన్న ఓబులేసులు అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్లను నిర్మించుకొని సక్రమంగా వాడటం శుభ్రతను పాటించడంలో మండలంలోని గుండాల గ్రామపంచాయతీని అధికారులు ఎంపిక చేసి మంగళవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం ముగింపు సందర్భంగా జిల్లా కేంద్రంలో గుండాల గ్రామానికి చెందిన భూషరాజు మణెమ్మను శాలువాలతో సన్మానించి ప్రశంసా పత్రాన్ని అడిషనల్ కలెక్టర్ దేవ సహాయం, డిఆర్‌డిఓ. చిన్న ఓబులేసు అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, ఎంపీఓ లక్ష్మణ్, పిఎస్ వాణి, ఏపీవో ఈశ్వర్‌జి ఉన్నారు.

## రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుని కలిసిన నాయకులు

**ఇటిక్యాల డిసెంబరు 10ప్రభాతవార్త:** రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ తనయుడు జోగులాంబ గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాదులో యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఆయనను శాలువతో సత్కరించి పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.. అలాగే సచివాలయం ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని వారు సందర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటన్న, అల్లా బకాష్, హుస్సేన్, నాగరాజు ఉన్నారు.

## యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

**ఇటిక్యాల డిసెంబరు 10 ప్రభాతవార్త:** యాసంగిలో రైతులు పండించే బెండ. వంగ పంటలపై రైతులకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై రుద్రూరు వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త రాజ్ కుమార్ రైతులకు అవగాహన కల్పించారు. మంగళవారం మండల పరిధిలోని పుటాన్ దొడ్డి రైతు వేదికలో రైతు నేస్తంలో భాగంగాయాసంగిలో రైతులు ఆకుకూరలు. కూరగాయల పంటలు పండించే విధానంపై పాటించవలసిన యాజమాన్య పద్ధతులను క్షుణ్ణంగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్, మండల వ్యసాయాధికారి రవికుమార్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మొబైల్ యాప్ ద్వారా పంటల తెగుళ్లను నివారించవచ్చు

**ఇటిక్యాల డిసెంబరు 10 ప్రభాతవార్త:** నేషనల్ పేస్ట్ సర్వే లైన్స్ సిస్టం మొబైల్ యాప్ ద్వారా రైతులు పంటలు సాగు చేసిన వాటికి తెగుళ్లను సులభంగా గుర్తించవచ్చు అని అదేవిధంగా పురుగుల మందు ఖర్చులను కూడా తగ్గించవచ్చని ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారులు సునీత. వెంకట్ రెడ్డి. ప్లాంట్ అసిస్టెంట్ ప్రొటెక్షన్ అధికారి ఉదయ శంకర్ అధికారులకు రైతులకు వివరించారు. మంగళవారం మండల పరిధిలోని పుటాన్ దొడ్డి రైతు వేదికలో సెంట్రల్ ఇంటిగ్రేటెడ్ పేస్ట్ మేనేజ్మెంట్ సెంటర్ ద్వారా జిల్లాలోని ప్రగతిశీల రైతులకు మరియు వ్యవసాయ శాఖ అధికారులకు నేషనల్ పేస్ట్ సర్వే లైన్స్ సిస్టం మొబైల్ యాప్ అప్లికేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో నేషనల్ పేస్ట్ సర్వే లైన్స్ సిస్టం మొబైల్ అప్లికేషన్ వంటి ఉపయోగాలు మరియు తెగుళ్ల నివారణ దాని ప్రాముఖ్యతపై రైతులకు వివరించారు. ఈ యాప్ ని రైతులు ఉపయోగించడం ద్వారా సకాలంలో పంటలకు వచ్చే తెగుళ్లను గుర్తించవచ్చు అని అలాగే తెగుళ్లను నియంత్రించేందుకు కూడా చర్యలు తీసుకోవచ్చు అన్నారు. అంతేకాక పురుగు మందుల ఖర్చులను కూడా తగ్గిస్తుందని వాటిని పర్యవేక్షించడానికి కూడా ఉపయోగపడుతుందని మొబైల్ యాప్ ద్వారా సలహాలను కూడా పొందుతారని రైతులకు అధికారులకు వివరించారు. ఈ యాప్ అప్లికేషన్ వినియోగించే విధానంపై క్షేత్రస్థాయిలో మిరప పంట పొలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు ఈ విధానంపై సంతోషం వ్యక్తం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్. మండల వ్యవసాయ అధికారి రవికుమార్. మండలంలోని క్లస్టర్ల వ్యవసాయ అధికారులు. రైతులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓకు పిర్యాదు

**ధన్వాడ, డిసెంబరు 10 ప్రభాతవార్త :** ధన్వాడ గ్రామంలో అధికార కాంగ్రెస్, బీజేపీ నాయకులు గ్రామ కంఠం భూముల కబ్జాలకు పాల్పడుతున్నాడని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ దన్వాడ ఎంపీడీవోకు ఫిర్యాదు చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో అక్రమంగా ఆక్రమించి నిర్మించిన గోడలను తొలగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామంలో విచ్చలవిడిగా గ్రామ కంఠం భూములను కాంగ్రెస్, బీజేపీ నాయకులు కబ్జాలు చేస్తుంటే పంచాయతీ అధికారులు మాత్రం కాంగ్రెస్, బీజేపీ పార్టీ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పదుల సంఖ్యలో పిర్యాదులు చేసినా కనీసం అధికారులకు సోయి లేదన్నారు. లక్షల విలువైన భూములను బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడుతుంటే పంచాయతి అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే ఆక్రమణ ధారులపై చర్యలు తీసుకోవాలని లేకుంటే పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల కోశాధికారి జడల బాల్ రాజ్, సోషల్ మీడియా ఇంచార్జీ అశోక్, బీఎస్పీనాయకులు గౌతం, అజయ్ కుమార్, శ్రీకాంత్ ముదిరాజ్, రాము, యువకమండలి నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడాలి

**గద్వాల, డిసెంబరు10 ప్రభాతవార్త:** గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని కొందరు నాయకులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, కృష్ణారెడ్డిలు మంగళవారం మార్కెట్ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. మార్కెట్ యార్డ్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి వి. నర్సింహులు కి వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని కాపాడాలని వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవేళ అదే జరిగితే రైతల పక్షాన కబ్జాదారుల మీద ఎంతటి పోరాటం చేయడానికి సరిత తిరుపతయ్య నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉన్నామని కబ్జాదారులను హెచ్చరిస్తున్నామన్నారు. గద్వాల వ్యవసాయ మార్కెట్ రైతులకు గుండెకాయ లాంటిదన్నారు. ఆక్రమణదారులు ఎంతటి వారైనా రైతుల పక్షాన యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. దొంగలు దొంగలు, కలిసి గట్లు పంచుకున్నట్టు గత పది సంవత్సరాల నుండి ఈ తతంగం నడుస్తూనే ఉన్నదన్నారు. జిల్లా నడిబొడ్డున ఇంత తతంగం నడుస్తున్న సంబంధిత అధికారులుస్పందించకపోవడం విడ్డూరంగాఉందన్నారు, ఈ ఆక్రమణదారులకు కొమ్ము కాస్తున్నది ఎవరు..? వారికి ముట్టిన వాటా ఎంత ఇవన్నీ గద్వాల రైతులకు తెలియాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మార్కెట్ కాంపౌండ్ కూలగొట్టిన ఇంతవరకు చర్యలు లేవంటే సంబంధిత అధికారులకు వాటా ముట్టిందేమోననిపిస్తుందన్నారు. మార్కెట్ అధికారులు స్పందించకపోతే రైతుల పక్షానసరిత తిరుపతయ్యానాయకత్వంలో పెద్దఎత్తున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, గోనుపాడు శ్రీనివాస్‌గౌడ్, అల్వాలరాజశేఖరరెడ్డి, భాస్కర్‌యాదవ్, డి.ఆర్.శ్రీధర్, ఖలీం, కృష్ణమూర్తి, కపత్రాల వెంకట్రాములు, నందిన్నె రాజశేఖర్, నారాయణ, వడ్డే కృష్ణ తదితరులు ఉన్నారు.

## సమాజంలో క్షయవ్యాధి వ్యాప్తిని అరికట్టాలి

**బిజినేపల్లి, డిసెంబరు10 ప్రభాతవార్త:** సమాజంలో క్షయవ్యాధి వ్యాప్తిని అరికట్టాలని, క్షయ వ్యాధితో మరణాలను సంభవించకుండా నిరోధించాలని లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ టి. ప్రసన్న అన్నారు. మంగనూరు గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మంగళవారం నాడు క్షయ వ్యాధి నిర్ధారణ ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ టి. ప్రసన్న మాట్లాడుతూ చాతిలో నొప్పి, రెండు వారాలకు మించి దగ్గు, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, శ్వాస తీసుకోవడంలో సమస్య, అలసటవంటి ప్రధాన లక్షణాలు క్షయ వ్యాధిలో ఉంటాయని అన్నారు. దగ్గు శ్వాస కోస వ్యాధులు తీవ్రంగా ఉన్న ప్రతి ఒక్కరు కూడా క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శిబిరంలో రోగుల నుండి తెమడ సేకరించి సిబి నాట్ పరీక్షకు జిల్లా కేంద్రానికి పంపారు. రక్త పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో క్షయవ్యాధి పర్యవేక్షకులురాజకుమార్, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్, డిప్యూటీ ప్యారా మేడికల్ అధికారి వెంకటయ్య, పర్యవేక్షకులు శశికళ ఆరోగ్య కార్యకర్తలు అబ్దుల్ సలీం, గూట నగేష్, టి. యాదగిరి, పి. జ్యోతి, కార్యదర్శి పర్వతాలు, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, సురేందర్‌హేమలత, ఆశా కార్యకర్తలు అనిత, నాగమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై అవగాహన కలిగి ఉండాలి

■ **నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, సన్మానిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు10 ప్రభాతవార్త:** ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పురస్కరించుకొని, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ ) ద్వారా నవంబర్ 19 నుండి డిసెంబర్ 10 వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రజల సహకారంతో క్షేత్ర స్థాయిలో, మండల అధికారుల ద్వారా ప్రజల్లో పారిశుద్ధ్యంపైన అవగాహనకల్పించడం, వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవడం వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశుభ్రంగా అలంకరించుకున్న వారిని గ్రామ, మండల స్థాయిలో గుర్తించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరములో పారిశుద్ధం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్వహణలో ఎంపికైన వారిని సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు త్రాగునీరు మరియు పారిశుద్ధ్యం మానవ హక్కులుగా గుర్తించడం జరిగిందని, ఇందుకుగాను ప్రభుత్వాలు, ప్రజలందరికీ సౌకర్యంగా ఉండేలా పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ఈ సౌకర్యాలు గృహాలతో పాటుగా అన్ని ప్రజా స్థలాలు, పాఠశాలలు, అంగన్వాడీల్లో కచ్చితంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. త్రాగు నీరుమరియు మరుగుదొడ్ల అవసరమైన చోట గుర్తించి వెంటనే అందుకు తగిన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ప్రపంచ మరుగుదొడ్ల వారోత్సవాలను క్షేత్ర స్థాయిలో నిర్వహించినఅధికారులను ఇందుకు సహకరించిన ప్రజలను అభినందించారు. ప్రజల్లో పారిశుద్ధ్యం పై అవగాహనా కల్పన"ముఖ్యంగా వ్యక్తిగత మరుగుదొడ్లను, ప్రజా స్థలాలో మరుగుదొడ్లను పరిశుబ్రంగా ఉంచడం", మరుగుదొడ్డి అనేది కేవలం ఒక అవసరమే కాకుండా అది మన జీవితాల్లో ఒక భాగమని మన ఇంటిని ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటాము మన వ్యక్తిగత మరుగుదొడ్డిలను కూడా అంత పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల మనకు వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకోవడమే కాకుండా ఎలాంటి వ్యాధులు కూడా దరిచేరకుండా ఉంటాయని, మరుగుదొడ్డి వాడిన ప్రతిసారి సబ్బుతో చేతి చేతులు కడుక్కోవడం మరియు మరుగుదొడ్డిని పరిశుభ్రంగా చేసుకోవడం ద్వారా, ఎలాంటి అనారోగ్యాలకు, వ్యాధులు గురికాకుండా ఉండడం జరుగుతుందని తెలిపారు. ఈ సందేశాన్ని క్షేత్రస్థాయి అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, తివిలీ, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాల సభ్యులు గ్రామాల్లో మరియుపాటశాలల్లో విస్తృతంగా ప్రచారంనిర్వహించాలని సూచించారు ప్రతి గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్డిని శుభ్రంగా ఉంచుకొని అలంకరించుకున్నవారికి గ్రామస్థాయిలో, మండల స్థాయిలో సన్మానం చేయడం జరిగిందని అలాగే జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమక్షంలో, అదనపు కలెక్టర్, దేవ సహాయం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, చిన్న ఓబులేసు, ఎంపీ రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల కట్టడికి చొరవ చూపాలి

■ **వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో మొక్కలు నాటుతున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**ఆత్మకూరు డిసెంబరు 10 ప్రభాతవార్త:** సమాజంలో సైబర్ నేరాలు అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక చొరవ చూపాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పోలీసులకు వెల్లడించారు మంగళవారం రోజు వార్షిక తనిఖీలలో భాగంగా ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ ఆత్మకూరు మడి మండలంలో సైబర్ నేరాల అదుపులకు చొరవ చూపడమే కాకుండా గ్రామాలలో సిసి కెమెరాలు నెలకొల్పేందుకు ప్రజలకు చైతన్యం కలిగించి ప్రజల భాగస్వామ్యంతో ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పరిసర ప్రాంతాలలో అనుమానిత వ్యక్తులను ఎప్పటికప్పుడు పోలీసు లో గుర్తిస్తూ నేరాల అదుపునకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గతంలో రౌడీ శీటర్లుగా చలామణి అయి ప్రస్తుతం జీవన విధానం కొనసాగిస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచి సమాజ రక్షణకు పోలీసులు అంకితభావంతో పనిచేయాలని తద్వారా ప్రజల మందనలు పొందగలుగుతామని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ద్వారా ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చొరవ చూపి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసులు కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో వివిధ రికార్డులను పరిశీలించి ఆత్మకూరు సిఐ శివకుమార్ ఎస్సై నరేందర్ లను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు అంతకు ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లాఎస్పీ రావుల గిరిధర్ మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆత్మకూరు పోలీసుల పనితీరును ప్రశంసిస్తూ సీఐఎస్‌ఐలను ప్రత్యేకంగా అభినందించడంతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ను సిఐశివకుమార్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐఎస్‌ఐలతోపాటుగా ఆత్మకూరు పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పండుగ సాయన్న వర్ధంతి



పండగ సాయన్న వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**గద్వాల డిసెంబరు 10 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా జిల్లెడ బండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోరాట యోధుడు, తెలంగాణ ప్రజా వీరుడు పండుగల సాయన్న ముదిరాజ్ 134వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘనాయకులు మాట్లాడుతూ నిజాంనిరంకుశ పాలన లో బడుగు వర్గాల పక్షాన పోరాటం చేసి భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, పెట్టుబడిదారీ ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరే కంగా పోరాటం చేయడమే కాకుండా, ప్రజలు పట్టెడన్నం కోసం పరితపిస్తున్న రోజులలో ఊరురా కందురల పేరుతో ఉత్సవాలను నిర్వహించి భోజనాలను పెట్టించి పండగవాతావరణాన్ని నెలకొల్పి పేదల ఆకలిని తీర్చిన మహానుభావుడు పండుగల సాయన్న అని పలువురు కొనియడారు. అదేవిధంగా ఆ కాలంలోనే ప్రజలు కూడు, గూడు, గుడ్డ కొరకుఇబ్బంది పడుతున్న రోజులలో సామూహిక వివాహాలు నిర్వహించి ప్రజలలో సామాజిక చైతన్యాన్ని నింపిన సామాజిక ఉద్యమకారుడుపండుగల సాయన్న ను స్మరించుకో వాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదన్నారు. ఆయన పోరాట సామాజిక స్ఫూర్తితో ప్రజలు ముందుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జోగులాంబ గద్వాల జిల్లా గౌరవ అధ్యక్షులు ర్యాలంపాడు నరసింహులు, జిల్లెడ బండ పరుశ రాముడు, జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి లక్ష్మన్న, జిల్లా ఉపా ధ్యక్షులు కొత్తపాలెం సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి బీమపల్లి, జిల్లెడ బండ మద్దిలేటి, వీరన్న, రవి, వెంకట రాములు, కార్యవర్గ సభ్యులు రేకులపల్లి సవరన్న, ఉమిత్యాల వీరేష్ పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్, డిసెంబరు 10 ప్రభాతవార్త:** వెనుక బడిన సమాజం అభిమాన నాయకుడు, తెలంగాణా రాబిన్‌హుడ్ పండుగ సాయన్న వర్ధంతి వేడుకలను మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ముదిరాజ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరఫ్ నాగరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోనంగిరి హనుమంతు, కాకర్ల భీమయ్య, గురు మేస్త్రి, మిర్చి వెంకటయ్య, మత్స్య శాఖ జిల్లా అధ్యక్షులు కాంత్ కుమార్, ఓం ప్రకాష్ తోబాటు పలువురు మాట్లాడుతూ ముదిరాజులు ఐక్యమత్యంగా ఉండి ఆర్థికంగా, రాజకీయపరంగా ఎదగాలన్నారు. రాజ్యాధికారమే లక్ష్యంగా ముదిరాజులు ముందుకు సాగాలుఉన్నారు. రాజకీయపరంగా ఎదిగితే తప్ప హక్కులను సాధించుకోలేమన్నారు. ఇతర నాయకులు మనలో మనకే చిచ్చుపెట్టి రాజకీయ పరంగా లబ్ధిపొందుతున్నారు అన్నారు. అనుకున్న గమ్యాన్ని చేరుకోవాలంటే మునుముందు ప్రతి ముదిరాజుకలిసికట్టుగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం పండుగ సాయన్న చేసిన సేవలు జీవిత చరిత్రను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కార్తీక్, వెంకటేష్ బసపురం, కాకర్ల భీమయ్య, పాండు పళ్ళ, శంకర్ పేరపల్ల, బి. మారుతి, సంకలపురం మల్లేష్‌ముదిరాజ్ సంఘం వార్డు అధ్యక్షులు, ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

**ధన్వాడ డిసెంబరు 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాబిన్ హుడ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పండుగ సాయన్న ముదిరాజ్ 134వ వర్ధంతి సందర్భంగానీరటి నరసింహులు నాయుడు ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు గారి ఆధ్వర్యంలో ధన్వాడ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథి చిట్టెం మాధవరెడ్డి నారాయణపేట శాసనసభ్యులు అంతరంగిక కార్యదర్శి పాల్గొని పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నీరటి నర్సింలు నాయుడు ముదిరాజ్ మాట్లాడుతూ అన్నగారు నమస్తే పెత్తందార్ల దౌర్జన్యంలో నలిగిపోతున్న బడుగు బలహీనవర్గాల వారికి అండగా నిలిచి వారి దౌర్జన్యాన్ని అణిచివేయడం జరిగింది పేదలపెన్నిధిగా తెలంగాణ రాబిన్ హుడ్ వెలుగొందిన పండుగసాయన్న ముదిరాజ్ జాతికి ఆదర్శప్రాయుడుగా ఉన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కలిసి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంది రఘువీర్‌యాదవ్, నీరటి రామచంద్రయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీరటి నారాయణ, మాణిక్యాల శివరాములు, టప్పా భాస్కర్, నీరటి ఉషనప్ప, సంధరాజు, నీలి రాములు, నీరటి అశోక్, గువ్వలపల్లి బాలస్వామి, చీరాల సుధాకర్ రెడ్డి చిట్టెం రాఘవేందర్‌రెడ్డి, నీరటి రాఘవేందర్ నాయుడు, ముదిరాజ్ ఎంఈపిఏ జిల్లా అధ్యక్షులు కావాలి రాజు, ఎంఈపి ఏ జిల్లా ప్రధానకార్యదర్శి, కేంచే నరేందర్ చాకలి గఫూర్, రామాంజనేయులు, మూలింటి రామాంజనేయులు, ముదిరాజ్ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహ మార్పుపై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం

**తెలంగాణ ఆత్మగౌరవ జోలికొస్తే ఎవ్వరిని వదిలిపెట్టం : మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి**



తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, డిసెంబరు10 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బ తినే విదంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మొండి వైఖరికి నిరసనగా ఈరోజు మక్తల్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అంటేనే బతుకమ్మ గుర్తుకు వస్తుందని అలాంటి బతుకమ్మ ఆనవాళ్లు తొలగించడం మూర్ఖత్వం అని అన్నారు. తెలంగాణ అస్థిత్వం, ఆత్మ గౌరవం, తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష ను రగిలించిన తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం దుర్మార్గం అన్నారు మా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మీ కాంగ్రెస్ తల్లిని సకల మర్యాదలతో గాంధీ భవన్ కు తరలించి, మా స్వరాష్ట్ర తెలంగాణ తల్లిని అంగరంగ వైభవంగా అదే సచివాలయం లో ప్రతిష్టించి తిరుతాం అన్నారు. తల్లి అంటే ఎవరికైనా తల్లి అని తల్లిని మార్చడం చాలా విడ్డూరమని అన్నారు. ఈ కార్యక్రమం లో మక్తల్ మాజీ మార్కెట్ చైర్మన్ లు నరసింహ గౌడ్, రాజేష్ గౌడ్, మక్తల్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, మక్తల్ టౌన్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతు, బిఆర్ఎస్ పార్టీ పార్టీ సీనియర్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, మాగనూరు మండల పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మొగులప్ప, అన్వర్ హుస్సేన్, జగ్గలి రాములు, మారుతి గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నరసింహారెడ్డి, వన్నెకారి రాజు, జట్ల శంకర్, పురుషోత్తం గౌడ్, ఈశ్వర్ యాదవ్, జె. సాగర్, అశోక్‌గౌడ్, సూతరి రవి, బండారి ఆనంద్, ఎండి మన్నన్, ఉమాశంకర్‌గౌడ్, సాదిక్, నాయుడు, హుస్సేనప్ప, శంకర్‌గౌడ్, అస్గర్ పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మక్తల్, డిసెంబరు 10 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన 19962001 బ్యాచ్ విద్యార్థులు మక్తల్ పట్టణంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఒకే దగ్గర కలుసుకుని, పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బి.కృష్ణ, జి.వీరేందర్, రమేష్, జైపాల్‌రెడ్డి, కె. రామలింగం యాదవ్, యూ. అంజప్ప, ఆర్‌ఎంపి రామలింగం, పి. ఆంజనేయులు, జి. అంజప్ప, సి. బాలయ్య, బాలరాజుగౌడ్, సునీత, హైమావతి, ఈరమ్మ, కృష్ణవేణి, జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## శివుని గుట్ట ఆలయ అభివృద్ధికి విరాళం

**వెల్దండ, డిసెంబరు 10 ప్రభాతవార్త:** మండల కేంద్ర సమీపంలోని శివుని గుట్ట శివాలయ అభివృద్ధి కోసం మాజీ ఎంపీటీసీ ప్రముఖ న్యాయవాది చిందం కృష్ణయ్య రూ. 25 వేల విరాళాన్ని మంగళవారం నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా న్యాయవాది కృష్ణయ్య మాట్లాడుతూ అతి పురాతనమైన శివాలయం అభివృద్ధి కోసం ముందుకు రావాలని, మన ప్రాంతంలో అద్భుతంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో శివాలయం. శ్రీపాండురంగ నాయకదేవాలయాలు ఉండడం మన ప్రాంతానికే గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మసిగుండ్ల వెంకటేష్. శేఖర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## సమాచార హక్కు ప్రచార సమితి జిల్లా అధ్యక్షునిగా అంజ్య నాయక్

**వెల్దండ, డిసెంబరు10 ప్రభాతవార్త:** వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ అంజ్య నాయక్ ను నాగర్‌కర్నూలు జిల్లా సమాచార హక్కు ప్రచార సమితి జిల్లాఅధ్యక్షుడిగా ఎంపిక చేసి మంగళవారం రాష్ట్ర నాయకులు నియామక పత్రాన్నిఅందించారు. ఈ సందర్భంగా అంజ్య నాయక్ మాట్లాడుతూ తనపైనమ్మకంతో పదవిని కట్టబెట్టినందుకు రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పాఠశాలలో రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

**లింగాల, డిసెంబరు10 ప్రభాతవార్త:** పాఠశాలలోని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సూరపూర్‌లోని పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు పాఠశాలకు సమయపాలన పాటించాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను పరికించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. అపార్ ఐడి కోసం విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి సమ్మతి తీసుకోవాలని సూచించారు.

## ప్రతి పేద ప్రజలకు వైద్య సేవలు అందాలి

**కృష్ణ, డిసెంబరు10 ప్రభాతవార్త:** మారుమూల గ్రామాలలో నివాసిస్తున్న ప్రతి పేదవానికి వైద్య సేవలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మండల ఆరోగ్య కేంద్రానికి మంజూరు అయిన అంబులెన్సును జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీటం వేసిందని మారుమూల గ్రామాల పేద ప్రజలకు సకాలములో వైద్యం అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు అంబులెన్సులను అందుబాటులోకి తెచ్చిందని, ఈ అధునాతన సాంకేతిక సేవలు కలిగిన అంబులెన్సును ప్రజలు ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. మండలంలో ఈ నాలుగు సంవత్సరములో బీటీ రోడ్డు లేని గ్రామాలు ఉండరాదని దానికి తగిన నిధులను కేటాయించి బీటీ రోడ్లను నిర్మిస్తామని, ప్రజలు అడగకుండానే ఒక్కొక్కటిగా అభివృద్ధి పనులనుచేస్తున్నామని, వెనుకబడిన కృష్ణ మండలా అభివృద్ధికి రెండింతలనిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని, రైతులకు పంట రుణమాఫీతో పాటు వరికి మద్దతు ధరతో పాటు, బోనస్ ఇస్తున్నామని రైతు బాగుపడినప్పుడే దేశం బాగుపడుతుందని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఎమ్మెల్యే లాగా గ్రామాలలో పని చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం పై వస్తున్నఅవాస్తవాలనుఎప్పటికప్పుడుతిప్పి కొట్టాలని తెలిపారు.

## మానవ హక్కులను కాపాడుకుందాం

**మహమ్మదాబాద్, డిసెంబరు10 ప్రభాతవార్త :** అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహమ్మదాబాద్ మండల పరిధిలో జూలపల్లి గ్రామంలో తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బి నాగన్న ఆధ్వర్యంలో గ్రామంలోని వ్యవసాయ మరియుఉపాధి కూలీలతో మానవ హక్కుల పై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. నవంబర్ 20వ తేదీన ప్రపంచ బాలల హక్కుల పై, డిసెంబర్ మూడో తేదీనపురుగుమందుల నివారణ దినోత్సవం పై, డిసెంబర్ 6వ తేదీన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి గురించి డిసెంబర్ 10వ తేదీన మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమంలో ప్రజలకు మానవ హక్కులపైఅవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వృత్తిదారుల యూనియన్ మహిళా కార్యదర్శి ధన్నారం స్వాతి, బి. జ్యోతి, టీవివియూ జిల్లా కార్యదర్శి బి. రాజు, కూలీలుచెన్నయ్య, లక్ష్మి, శివ, అలివేలు, రాములమ్మ, అంజిలమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలకు చేయూతనివ్వండి

**చిన్నచింతకుంట, డిసెంబరు 10 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి చేయూత అందించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసన్న రాణి కోరారు. మంగళవారం జడ్పీ పాఠశాల ఆవరణలో అఖిలపక్ష నేతలు, వ్యాపారస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కళాశాలలో సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ఫర్నిచర్ ను అందించేందుకు దాతలు ముందుకు రావాలని ఆమె కోరారు. జూనియర్ కళాశాలకు సొంత భవనం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని దీని దృష్టిలో ఉంచుకొని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నేతలు కళాశాల సొంతభవనానికి స్థల సేకరణకు సహకరించాలని ఆమె కోరారు. జూనియర్ కళాశాల ఏర్పాటుగాను అద్దె భవనాన్ని కి గ్రామస్తులు సహకారం అందించాలని ఆమె కోరారు. మండలంలో విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించినప్పుడే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమ వుతాయని మండల విద్యాధికారి జిహెచ్‌ఎం మురళీకృష్ణ అభిప్రాయం వ్యక్తం చేశారు. జూనియర్ కళాశాలలో సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. జూనియర్ కళాశాలలోని సమస్యల పరిష్కారానికి మండల కేంద్రంలోని వివిధ పార్టీల నేతలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమవంతు సహకారం అందించాలని బీడీ యజమాని సల్గుటి సుధాకర్‌రెడ్డి కోరారు. జూనియర్ కళాశాల అభివృద్ధికి దాతలు సుమారు రూ. 2 లక్షల వరకు నిధిని సమకూర్చారు. ఈ నిధిని ఒక కమిటీ ద్వారా కళాశాల అభివృద్ధికి ఖర్చు చేయాలని కళాశాల ప్రిన్సిపల్ దాతలను కోరారు. భవిష్యత్తులో జూనియర్ కళాశాల అభివృద్ధికై తమ వంతు కృషి చేస్తామని అఖిలపక్ష నేతలు, వ్యాపారస్తులు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచులు రాజేంద్ర కృష్ణ, మోహన్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు నంబిరాజు, కురువ రమేష్, మహమూద్, వజీర్ బాబు, దశరథ్, జిజి పౌల్, వ్యాపారస్తులు, నాయకులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా గ్రూప్ 2 పరీక్షలు

**మొదటి పేజీ తరువాయి భాగం..**

తమ హాల్ టికెట్లను ఈ నెల 9వ తేదీ నుండి డౌన్ లోడ్ చేసుకోని, దానిపై తాజా పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను అతికించుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు మొబైల్ ఫోన్లు, చేతి గడియారాలు, అనుమతించడం జరగదని తెలియజేశారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు బ్లూ లేదాబ్లాక్ బాల్ పాయింట్ పెన్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఒక ఒరిజినల్ ఐడి కార్డుతొ పరీక్ష కేంద్రానికి వెళ్లాలని సూచించారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్స్ పై ముద్రించిన సూచనలను తప్పకుండా చదవాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ జారీ చేసిన సూచనలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు.

## విద్యార్థులకు పోషకాహారం, ప్రేరణ ఎంతో ముఖ్యం

**గద్వాల డిసెంబరు 10 ప్రభాతవార్త:** విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడేందుకు ప్రేరణ, పోషక ఆహారం ఎంతో ముఖ్యమని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి డా. యం. ప్రియాంక అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గట్టు మండలం మాచెర్ల ప్రభుత్వ పాఠశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి డా. యం. ప్రియాంక ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జెడ్పీ హెచ్ ఎస్ మాచెర్ల ప్రభుత్వ పాఠశాలలో 9,10వ తరగతి విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రత్యేకంగా కెరీర్ గైడెన్స్, మోటివేషనల్ క్లాసులు నిర్వహించామన్నారు. విద్యార్థులకు ఎస్.ఎస్.సి. పరీక్షల్లో విజయం సాధించడానికి పాటించాల్సిన పద్ధతులు, మెలుకువలు వివరించారు. విద్యార్థులకు ఆశక్తిని పెంపొందిస్తూ, వారి భవిష్యత్తు గురించి స్పష్టతనిచ్చేలా ఉపన్యాసం అందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పాఠశాల వంటగదిని, స్టోర్ రూమ్‌ను పరిశీలించి, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. భోజనాలు వండటానికి ముందే ప్రతిరోజు సరుకుల నాణ్యతను పరిశీలించుకుని వంటకాలు చేపట్టాలన్నారు. ఆహార నాణ్యత, పరిశుభ్రతపై సూచనలు అందించారు. వంటగది పరిశుభ్రతపే ప్రత్యేక శ్రద్ధ అవసరమని, విద్యార్థులకు మెరుగైన ఆహారాన్ని అందించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. అలాగే తాగునీటి స్వచ్ఛతకు ప్రత్యేక శ్రద్ధ చూపించాల్సిందిగా పాఠశాల సిబ్బందికి సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో డి.సి.పి.ఓ నర్సింహులు, ఎం.ఈ.ఓ నల్లారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ మండల స్థాయి టోర్నమెంట్ ప్రారంభం

**మూసాపెట్, డిసెంబరు 10 ప్రభాతవార్త:** మండల కేంద్రములోని ప్రభుత్వ పాఠశాలలోని ముఖ్యమంత్రి కప్ మండల స్థాయి క్రీడా సెలక్షన్ ఆటపోటీలను మంగళవారం సీఎం కప్ స్పెషల్ ఆఫీసర్ రాధా రోహిణి మండల తాసిల్దారు రాజు ఎంపీడీవో కృష్ణయ్య, మండలం విద్యార్థులను సెలక్షన్ చేసి ఖోఖో మరియు వాలీబాల్ కబాడీ పోటీలను ప్రారంభించారు తాసిల్దార్ రైడింగ్ చేస్తూ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉపాధ్యాయుల సలహా తీసుకొని ఆటలలో ముందుకు వెళ్లాలి చక్కనైన ఆటతో గెలుపొంది మన పుట్టిన ఊరుకు పేరు తీసుకురావాలి అన్నారు 3 రోజులు జరిగే వినూత్న కార్యక్రమా సి ఎం కప్ క్రీడలు మండలం నుండి జిల్లా స్థాయి క్రీడలో ఆడటానికి మంచి అవకాశని అందరూ క్రీడాకరులు వినియోగించుకోవాలి గెలుపు ఓటములు సహజం ఓడిపోయం అని బాధపడకుండా ఆడుతుపోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ అనురాధ ఎంఈఓ రాజేశ్వర్ రెడ్డి ఆర్ఐ రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యర్థులు పాల్గొన్నారు.

## వాది రాజ మఠం పీఠాధిపతులకు ఘన స్వాగతం

**నారాయణపేట టౌన్, డిసెంబరు 10 ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రం సొందే (స్వాది) వాది రాజా మఠం పీఠాధిపతి శ్రీవిశ్వ వల్లభ తీర్థ స్వాముల వారికి మంగళవారం మండలంలోని బోయినపల్లి, కొల్లంపల్లి సింగారం, జాజాపూర్ గ్రామంలో భక్తులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బోయిన్‌పల్లి, అంజనేయ స్వామి దేవాలయంతో బాటు, సింగారం చింతల రాయుడికి హారతి ఇచ్చి పూజలు చేశారు. కొల్లంపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారికి భక్తులు పాద పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో భరత్ రాజ్, వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ త్రివిక్రమ రావు, కోప్రే శాచారి, జయ తీర్థ చారి, కొల్లంపల్లి రామారావు, కొల్లూరు శేషుతో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీఆంజనేయస్వామి పడిపూజ

**లింగాల, డిసెంబరు 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాయవరం గ్రామంలోని శ్రీ ఆంజనేయ ఆలయంలో పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. పడిపూజ కార్యక్రమానికి ఆంజనేయ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయంలో శ్రీఆంజనేయ స్వామిని స్మరించుకుంటూ భజన కీర్తనలు పాటలు పాడారు. శ్రీ ఆంజనేయ స్వామి పడిపూజకు కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు ఉల్లంగొడ్ల రాజు, తాలుకా గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శంకర్ రాథోడ్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీఆంజనేయ స్వాములు వారికి శాలువాతో సత్కరించారు.

## క్రీడల్లో రాణించి పేట జిల్లాకు మంచి గుర్తింపు తేవాలి

**నారాయణపేట టౌన్, డిసెంబరు10 ప్రభాతవార్త:** విద్యార్థులు క్రీడల్లో రాణించి నారాయణపేట జిల్లాకు మంచి గుర్తింపును తేవాలని మున్సిపల్ చైర్మన్ గందే అనసూయ, మార్కెట్ కమిటీ చైర్మన్శి వారెడ్డి అన్నారు. మంగళవారం నారాయణపేట పట్టణం గ్రౌండ్ స్కూల్, నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో సీఎం కప్ 2024 క్రీడలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుల వరకే పరిమితం కాకుండా క్రీడల్లో రాణించి మంచి గుర్తింపును తేవాలన్నారు. జిల్లా రాష్ట్రజాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి నారాయణపేట జిల్లాకు మంచి గుర్తింపును తీసుకు రావాలన్నారు. క్రీడల్లో రాణిస్తే మునుముందు విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమన్నారు. నారాయణపేట పట్టణం గ్రౌండ్ స్కూల్ లో సీఎం కప్ 2024 క్రీడా పోటీలను మున్సిపల్ చైర్మన్ గందె అనసూయ ప్రారంభించగా కోటకొండ గ్రామంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కార్యాలయ సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపట్ల అవగాహన పెంచుకోవాలి

**వనపర్తి క్రైమ్ డిసెంబరు 10 ప్రభాతవార్త:** మానవ హక్కుల రక్షణలోనే మెరుగైన సమాజం రూపుదిద్దుకుంటుందని లోక్ అదాలత్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి వి, రజని అన్నారు. మంగళవారం పెద్ద మందడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం జరిగింది. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డు ప్రదర్శించి మానవ హక్కులను కాపాడాలని తదితర నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో వి. రజిని మాట్లాడుతూ విద్యార్తులు చదువుతో పాటు సమాజ హితానికి ఉపయోగపడే చట్టాలపట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. చట్ట పరిధిలో ఉన్న మనం చట్టలను గౌరమించడం మన బాధ్యతగా భావించాలని చెప్పారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే శిక్షా అర్హులవుతారని వివరించారు. ఆశించిన లక్ష్య సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. సదస్సులో న్యాయ వాదుల సంఘం ఉపాధ్యక్షుడు డి.కృష్ణయ్య, ఎంఈఓబి విష్ణు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడుశాంతన్న ఉపాధ్యాయులు, శ్రీధర్ , బద్రు నాయక్, బాలాజీ, మన్యం యాదవ్, మల్లికార్జున్, నరేష్ తదితరులు పాల్గొన్నారు అనంతరం పిజి కళాశాలల, న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మనవ హక్కుల ధీనం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవాధి కారసంస్థ కార్యదర్శి వి.రజని లోక్ అదాలతో సంస్థ ఆధ్వర్యంలో పలువర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అమలవుతున్నాయని వాటిని సద్వినియోగం చేసు కోవాలని వివరించారు. న్యాయసేవలు పొందెందుకు ప్రత్యేకంగా 15100 టోల్ నెంబరును ఏర్పటు చేశారని పేర్కొన్నారు. మైనరు పిల్లలు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. ప్రభుత్వం నిర్దే శించిన విధంగా మేజరు అయ్యాక వివాహాలు చేసుకోవాలని మైనర్లకు వివాహాలు చేస్తే అందుకు బాధ్యులైన వారికి చట్ట పరమైన శిక్షలు ఉంటాయన్నారు. సదస్సు లో సఖి కేంద్రం కార్య నిర్వాహకురాలు కవిత, కళాశాల ప్రధాన ఆచార్యులు భగవంతు రెడ్డి అధ్యాపకులు కజమైనుద్దీన్, బలేశ్వర్ రెడ్డి ,శివాదిత్య లెక్చరర్లు విద్యారులు తదితరులు పాల్గొన్నారు.

## బిబిఆర్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

**గద్వాల డిసెంబరు 10 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని దౌదర్ పల్లి ఔటర్ రింగ్ రోడ్డు లోని క్రీడా ప్రాంగణంలో బాబర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిబిఆర్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. క్రికెట్ ప్లేయర్లను పరిచయం చేసుకుని, వారికీ శుభాకాంక్షలు తెలిపారు. బిబిఆర్ ప్రీమియర్ లీగ్ ను విజయవంతం చేయాలని కోరారు. క్రీడలు ఆడడం వల్ల మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, శారీరకంగా, మానసికంగా దృఢత్వాన్ని కలిగిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు ఆటలు ఆడాలని కోరారు. క్రీడలను ప్రోత్సహిస్తున్న బాబర్ ని అభినందించారు. ఇలాగే క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీకాంత్, కౌన్సిలర్లు మురళి, శ్రీనివాసులు, నరహరి గౌడ్, నాయకులు రిజ్వాన్, బంగి సుదర్శన్, ధర్మానాయుడు, ముబీన్, అన్వార్, లక్ష్మణ్, రామాంజనేయులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదనపు ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట టౌన్, డిసెంబరు10 ప్రభాతవార్త:** బెంగుళూరులో జరిగిన ఆల్ ఇండియా లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో ఐజిపి ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణపేట అడిషనల్ ఎస్పీ ఎండి. రియాజ్ సాధించిన విజయానికి అదనపు ఎస్పీ మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ కలిశారు. ఎస్పీ అదనపు ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపి నారాయణపేట జిల్లా నుండి నేషనల్ లెవెల్‌లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించడ వల్ల తెలంగాణ రాష్ట్రానికి, జిల్లా పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావడం ఆనందంగా ఉందని ఎస్పీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం



తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

**అమరచింత డిసెంబరు10 ప్రభాతవర్త:** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మార్చడాని వ్యతిరేకిస్తూ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని టిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అక్కల నరసింహులు గౌడ్ ,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్రహం, ఆత్మకూర్ మార్కెట్ మాజీ చైర్మన్ ఎస్ ఏ రాజు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి చిన్న బాలరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మార్పులు చేయడం అన్యాయమని వారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంఎన్నికలలో ఇచ్చిన హామీలపై దృష్టి సారించాలని విగ్రహాలను మార్పు కాదని వారు అవహేళన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలనెరవేర్చాలని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఆందోళనలకు సిద్ధమవుతామని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కలాం కడియాల నరసింహులు, పారుపల్లి సత్తన్న, తెలుగు రమేష్ ,డిసి పురుషోత్తం, బాలరాజ్, నారాయణ, పోతు రాము పాల్గొన్నారు.

**ధన్వాడ డిసెంబరు 10 ప్రభాతవార్త:** ధన్వాడ మండల హెడ్ క్వార్టర్లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ గారి ఎస్ రాజేందర్ రెడ్డిమాజీ ఎమ్మెల్యేగారి పిలుపుమేరకు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల నాయకులు ధన్వాడ టిఆర్ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దేవర మల్లేష్ గౌడ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ కొన్నింటిశివారెడ్డి, మాజీ ఎంపిటిసి సుధీర్‌కుమార్‌రావు, గౌని శ్రీను, మండల యూత్ అధ్యక్షుడు సునీల్ కుమార్‌రెడ్డి, మండల బిసి అధ్యక్షుడు వడ్ల శాంతి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, మైనార్టీ నాయకుడు ఇర్ఫాన్, నాసర్, భాను, వీరేష్ గౌడ్, ఉషనప్ప వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

**నారాయణపేట టౌన్, డిసెంబరు10 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అస్తిత్వమైన తెలంగాణ తల్లి విగ్రహంలో తల పైన కిరీటాన్ని, ఆభరణాలు, చేతిలో ఉన్న బతుకమ్మ మరియు ఇతర మార్పులు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేందర్‌రెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పరువురు మాట్లాడుతూ ఒక ప్రాంత ప్రజల అస్తిత్వానికి చిన్నంగా ఉండాల్సిన తల్లి రూపం దివ్యంగా, భావ్యంగా భగవత్ స్వరూపంగా ఉండాలి. ప్రజలు చూడగానే చేతులెత్తి నమస్కరించి కొనే విధంగా ఉండాలన్నారు. మన సాంప్రదాయం అలా ప్రజలు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక మంది మేధావులు కవులు, కళాకారులు వేలాది గంటలు చర్చించి క్షమించి, శ్రమించి మనచరిత్రక, సాంస్కృతిక, సామాజిక నేపథ్యంలో నుంచి ఒక రూపాన్ని 2007లో తీర్చిదిద్దుకొని ఒక ఒక దేవత ఊరేగింపుమాదిరిగా వేలాదిమందితోడుకొని తెలంగాణ భవన్లో స్థాపించుకున్నాము అన్నారు. తెలంగాణ తల్లి అంటే ఒక విగ్రహంకాదు. కోట్లాదిమందిలో ఉద్యమ స్ఫూర్తి నింపిన విప్లవం. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గుండెల్లో ఇప్పటికీ చెదిరిపోని చరిత్ర ముద్రతెలంగాణ విగ్రహం. దేశంలోఏ పార్టీ అధికారంలోకి వచ్చిన భరతమాత విగ్రహం మారదు. ఏపీలో ఏ పార్టీ అధికారంలో ఉన్నతెలుగుతల్లి రూపం మారదు. అలాంటప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం పొంది తల్లి రూపు రేఖలు మార్చడం తప్పు అన్నారు. ఇప్పుడు మార్పు చేసిన తెలంగాణ తల్లి వెనుక విద్యా ప్రాంతానికి గుర్తుగా కళోహీనంగా, కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తును ప్రచారం చేస్తున్నట్లుగా ఉంది అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని అవమానించినందుకు ముఖ్యమంత్రిని కాంగ్రెస్ పార్టీని తెలంగాణ సమాజం ఎప్పుడు క్షమించదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా సభ్యులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## జర్నలిస్టులకు అండగా ఉంటాం..

- ఐక్యంగా ఉండి అన్నీ సాధించుకుందాం
- ఇండ్ల స్థలాల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం
- మహబూబ్‌నగర్ టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్
- హెల్త్, ఎడ్యుకేషన్ కన్వీనర్లుగా శేఖర్‌గౌడ్, సతీష్‌రెడ్డి నియామకం



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్

**మహబూబ్‌నగర్, డిసెంబరు10 ప్రభాతవార్త:** జర్నలిస్టుల సంక్షేమానికి తమ యూనియన్ కట్టుబడి ఉందని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో యూనియన్ జిల్లా అధ్యక్షుడు దత్తందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాటాడారు. సమావేశంలో ప్రధానంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, విద్యా, వైద్యంపై చర్చించారు. ఈ సందర్భంగా మధు గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టులు అంతా ఐక్యంగా ఉండి విద్యా వైద్యానికి సంబంధించిన సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. జర్నలిస్టులకు ప్రధాన సమస్యలైన విద్యా, వైద్యం, ఇంటి స్థలాలకు సంబంధించి శాశ్వత పరిష్కారం చూపే దిశగా రాష్ట్ర నాయకత్వం ప్రత్యేక పాలసీ రూపొందిస్తుందని తెలిపారు. ఎడ్యుకేషన్, హెల్త్ కన్వీనర్ల నియామకం జిల్లా కార్యవర్గ సభ్యులు విద్యా వైద్యానికి సంబంధించిన సమస్యలపై చర్చ తీసుకురావడంతో రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దతేందర్, రామాంజనేయులు మద్దతుతో విద్యా వైద్యానికి సంబంధించి యూనియన్ తరపున కన్వీనర్లను నియమించారు. వైద్యానికి సంబంధించి ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, విద్యకు సంబంధించి వార్త బ్యూరో ఎన్. సతీష్ కుమార్‌రెడ్డిని నియమిస్తున్నట్లు ప్రకటించారు. వీరు జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో సహాయ, సహకారాలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సభ్యులు కన్వీనర్లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్‌గౌడ్, వెంకటయ్య, గోకులం వెంకటేశ్ ఉపాధ్యక్షులు రాజు, సీనియర్ జర్నలిస్ట్ ముజీబ్, కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, రాజు, శ్రీనివాస్, అశోక్, షౌకత్ అలీ, హుస్సేన్ పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసానికి హక్కులను ఆయుధాలుగా వాడాలి

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్

**నారాయణపేట టౌన్ డిసెంబరు 10 ప్రభాతవార్త:** హక్కులను ఆయుధాలుగా ఉపయోగించుకొని వ్యక్తిత్వ వికాసం దిశలో ముందుకు సాగాలని ఎవరి హక్కులకు భంగం కలిగించకుండా వ్యవహరించాలని జిల్లా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మహమ్మద్ ఉమర్ అన్నారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా మంగళవారం నారాయణపేట మండలం జాజాపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంచార్జ్ హెచ్ఎం విజయ అధ్యక్షతన న్యాయవిజ్ఞాన సదస్సుకు జరిగింది. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అది బంగారు భవిష్యత్తుకు బాట వేస్తుందని బోధించారు. చైల్డ్ మ్యారేజ్, బాల కార్మికులు, ఉమెన్స్ హెల్ప్‌లైన్లా అంశంపై మాట్లాడారు. చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (పిఓసిఎస్ఓ) మరియు న్యాయపరమైన రక్షణ, చట్ట పరమైన అవగాహన మరియు రేషన్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు గురించి తెలియచేసారు. హక్కులపై అవగాహన పెంచుకోవాలని వాటికి విఘాతం కలిగినప్పుడు న్యాయస్థానాలను ఆశ్రయించి సంపూర్ణ న్యాయం పొందాలని సూచించారు. న్యాయపరమైన ఏమైనా సలహాలు సూచనలు అవసరమైతే 15100 నంబర్‌కు సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులకు మానవ హక్కులకు సంబంధించిన కరపత్రాలను అందించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మిపతిగౌడ్, వెంకటేష్ రూరల్ పోలీస్ స్టేషన్, నారాయణపేట పాఠశాలఉపాధ్యాయ బృందం మధుసూదన్ రావు, భానుప్రకాష్, మంగళ, నిర్మల, లక్ష్మణ్, శశిరేఖ, ప్రతాప్, నర్సింహ, రఘు రామేశ్వర్ వెంకటేష్, పోలీస్ సిబ్బంది, పిఎల్ విఎస్ హన్మమ్మ, శారదా, రూపిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళ సంఘాల సభ్యులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన




మహిళలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**వనపర్తి క్రైమ్ డిసెంబరు 10 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రజలందరూ బ్యాంకులు అందిస్తున్న సేవల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికార శాఖ కేంద్రం ఫైనాన్షియల్ లిట్రసి సుమ అన్నారు. మంగళవారం మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం అధ్వర్యంలో పెద్ద మందడి మండలంలోని జంగమాయపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై మహిళా సంఘాలలోని మహిళలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పొదుపు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన లాంటి పథకాలన్నీ బ్యాంకుల ద్వారా ప్రజలందరికీ చేరవేసే విధంగా ప్రతిఒక్కరు కృషి చేయాలని అన్నారు. సుకన్య సమృద్ధి యోజన పథకంలో భాగంగా 5 ఏళ్ల లోపు బాలికలకు పొదుపు ఖాతాలను ప్రారంభించాలని పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక చేకూర్పులో భాగంగా ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లో పెంపొందించడానికి ఆర్థిక మోసాలను అరికట్టడానికి, ఆర్థిక మోసాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని పూర్తి ఆర్థిక అక్షరాస్యతను సాధించాలని కోరారు. సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్స్ బాలలకు 1098, సైబర్ క్రైమ్ సంబంధించి 1930, మహిళలకు గృహహింస 181, పోలీస్ 100, వయోవృద్ధులు 14567 టోల్‌ఫ్రీ నెంబర్లు వాటి ఉపయోగాల గురించి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక కేంద్రం స్పెషలిటీ ఫైనాన్షియల్ లిట్రేసీ సుమ, బుక్ కీపర్ సంగీత, మహిళ సంఘాల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై ప్రజావేదిక

**గోపాల్ పేట డిసెంబరు 10 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో మంగళవారం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులపై 15వ విడుతకు సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహించారు. 2023 -24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులపై మండలంలోని 15 గ్రామపంచాయతీలకు సంబంధించిన పనులను తనిఖీ చేశారు. మండలంలో మొత్తం 433 పనులు చేయగా వాటికి సంబంధించిన వేతన ఖర్చు మూడు కోట్ల 47 లక్షల 71 వేల 630రూపాయలు అందించారు. ఉపాధి హామీ పనులకు అయినా సామాగ్రి ఖర్చు 2కోట్ల 64లక్షల 7,723 రూపాయలు సామాగ్రికి ఖర్చుయినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ విభాగంలో సీసీ రోడ్ల పనులలో 2లక్షల 71వేల 68 రూపాయలు, వివిధ పనులకు సంబంధించిన ఫైన్‌రూపంలో 14,300 రూపాయలను విధించారు. 2లక్షల 85 వేల368 రూపాయలను రికవరీ చేయాలని డిఆర్‌డిఓ ఉమాదేవి, గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఫీల్డ్ అసిస్టెంట్లను, ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ రహీం, అంబుడ్స్ పర్సన్ సత్యనారాయణ రెడ్డి, సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి ఆంజనేయులు నాయుడు, ఎంపీడీవో శంకర్ నాయక్, ఏపీవో నరేందర్ చారి, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

**నారాయణపేట టౌన్, డిసెంబరు 10 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12 వ తేదీ లోపు తెలియజేయాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ బెన్ శాలం రాజకీయ పార్టీలను కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఆయన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టర్ పర్యవేక్షణలో ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ నెల 7 వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో ముసాయిదా జాబితాను ప్రకటించామని గుర్తు చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు. జిల్లా పరిధిలో 280 జీ.పీలు, 2544 వార్డులకు, పోలింగ్ కేంద్రాలను ముసాయిదా జాబితాలో పొందుపర్చడంజరిగిందని వివరించారు. ఈ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 12 వ తేదీలోపు తెలుపవచ్చని, 12న అన్ని మండలాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతోఎంపీడీఓలు నిర్వహించే సమావేశంలోనూ అభ్యంతరాలు స్వీకరిస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13వ తేదీన పరిష్కరించడం జరుగుతుందని, జిల్లా పాలనాధికారి ఆమోదంఅనంతరం ఈ నెల 17న అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో తుదిపోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటించబడుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 4,09,090 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. కొత్త ఓటర్లు ఒకే వార్డ్‌లో ఉండాలి అని రాజకీయ ప్రతినిధులుసూచించారు. ఇంకా ఏవైనా అభ్యంతరాలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో జడ్‌పిఈఓ భాగ్యలక్ష్మి, డిప్యూటీ సిఈఓ జ్యోతి, డిపిఓ కృష్ణ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం, టిడిపిసిపిఎం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ధరణిలో పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**నారాయణపేటటౌన్, డిసెంబరు10 ప్రభాతవార్త:** ధరణిలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ బెన్ షాలం ఆదేశించారు. మంగళవారం విసి హాల్లో తాసిల్దార్లతో ఫారం 6,7, 8 పెండింగ్ పై ధరణి పై సమీక్షించారు. 6, 7,8 పారాలపై ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి పూర్తి చేయాలన్నారు. ధరణిపై ఏ సమస్యలు ఉన్నాయని తాసిల్దార్లను అడిగారు. డాటా కరెక్షన్, మిస్సింగ్, సర్వే నంబర్లు ల్యాండ్ సీలింగ్ ఎలా చేస్తున్నారని అడిగారు. మ్యూటేషన్, సక్సేషన్‌పై ఆర్ తీసి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామచందర్ తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహ భావం పెరుగుతుంది

**బిజినేపల్లి, డిసెంబరు 10 ప్రభాతవార్త:** గ్రామీణ క్రీడలను వెలికి తీసేందుకే ప్రభుత్వం సీఎం పోటీలను నిర్వహిస్తుందని తహసిల్దార్ జనుంపల్లి శ్రీరాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని కొత్త పరిచయాలు ఏర్పడతాయని చెప్పారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమేనని క్రీడల వల్ల కోటా కింద ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా క్రీడలను ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కథలప్ప మండల విద్యాధికారి రఘునందన్ పిఈటి ఛీర్ణం నిరంజన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

## క్రీడలు మానసిక ఉల్లాసన్ని ఇస్తుంది

**కొత్తకోట డిసెంబరు 10 ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసన్ని ఇస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుకెసిని, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ అన్నారు. మంగళవారం కొత్తకోట మండల స్థాయిలో సీఎం కప్పు క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి క్రీడలను ప్రారంభించారని తెలిపారు. దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్‌రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడలలో పాల్గొనడం వల్ల మానసికంగా శారీరకంగా ఉల్లాసంగా ఉండి మంచి పౌరులుగా తయారవుతారని తెలిపారు. యువకులు చెడు వ్యసనాలకు గురికాకుండా వారి దృష్టిని మంచివైపు తీసుకొని రావడానికి ఎంతో తోడ్పడతాయని తెలిపారు. క్రీడలలో గెలుపోటములు సహజమని వాటిని సమానంగా స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీరామ్ మహేశ్వర్ రెడ్డి, సిడిసి చైర్మన్ శ్రీ పిచంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు విశ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో చెన్నమ్మ, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, ఎంఈఓ కృష్ణయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వివేకానంద, నిర్మలాదేవి, మున్సిపల్ కౌన్సిలర్ నారాయణమ్మ, నాయకులు శ్రీనివాసులు, బీచ్పల్లి యాదవ్, చంద్రశేఖర్‌రెడ్డి, జే ఎం మిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ ఘటనను ఖండించిన మైనార్టీ నాయకులు

**బిజినేపల్లి, డిసెంబరు10 ప్రభాతవార్త:** అయ్యప్ప స్వాముల మనోభావాలను తామందరం గౌరవిస్తామని జరిగిన ఫ్లెక్సీని చించివేసిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజినేపల్లిముస్లిం మైనార్టీ సంఘం నాయకులు అన్నారు. మంగళవారం ముస్లిం మైనార్టీ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జరిగిన సంఘటన చాలా బాధాకరమని ఇలాంటి తప్పుడు పనులను ప్రతిఒక్కరూ ఖండించాలని గ్రామంలో ఇప్పటివరకు ఇలాంటి ఘటనలు జరగలేదని హిందూ ముస్లింలందరూ కలసి మెలసి పరస్పర సోదర భావంతో గౌరవంతో ఉంటున్నారని దేవుడు అందరికీ సమానమని అయ్యప్ప స్వాముల మనోభావాలను తామందరం గౌరవిస్తామని జరిగిన సంఘటను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. తప్పు చేసినవారు ఎవరైనా సరే ఎవరైనా సరే న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇమామ్ సాబ్ షఫీ మహబూబ్ అజీమ్ ఖాదర్ ఖాదర్ పాషా ముక్తార్ పాషా నజీర్ అజీజ్ మైనార్టీ ముస్లిం సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**బిజినేపల్లి, డిసెంబరు 10 ప్రభాతవార్త:** అచ్చంపేట పట్టణంలో డిసెంబర్ 14, 15 తేదీల్లో జరిగే నాగర్ కర్నూల్ సిపిఎం జిల్లా మహాసభ జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.గీత అన్నారు. బిజినపల్లి మండల కేంద్రంలో జరిగిన శాఖ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.గీత మాట్లాడుతూ రెక్కాడితే గానే డొక్కాడని కష్టజీవులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలనిపిలుపునిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో కార్మికులు, కష్టజీవులు ఎదుర్కొంటున్న సమస్యలనుమహాసభల్లో చర్చించి భవిష్యత్తులో బలమైన పోరాటాలు నిర్వహించే దానికోసం రూపకల్పన చేసుకుంటామనితెలిపారు. సిపిఎం జిల్లా మూడో మహాసభలకు ముఖ్య అతిథిగా సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు బివి రాఘవులు గారు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్నగారు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గారు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ గారు, హాజరవుతున్నారని తెలిపారు. గత మూడేళ్ల కాలంలో ఈ జిల్లాల్లో చేసిన ఉద్యమాలు పోరాటాలు సమీక్ష చేసుకుని భవిష్యత్తు మూడేళ్ల కాలం చేయాల్సిన కర్తవ్యాలను రూపొందించి కార్యచరణ రూపొందిస్తామని వారు వివరించారు. ఈ మహాసభలకు జిల్లానలుమూలల నుండి400 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని, వేలాది మందితో భారీ బహిరంగ సభ ప్రదర్శన ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల ఏరియా కార్యదర్శి పొదిల రామయ్య, శాఖ కార్యదర్శి శేఖర్, హనుమంతు, శుభాకర్, మహమ్మద్, డి.మల్లేష్, వేణు, కృష్ణ పాల్గొన్నారు